నవతెలంగాణ
మెదక్
1
ఆదివారం | 06 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

కమిషన్లు తప్ప అభివృద్ధి చేయలేదు

- సన్న బియ్యం రుచి చూసిన టీజీఐఐసీ చైర్మెన్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రం నాశనమైందని, కమిషన్లతో మూటలు నింపుకొన్నారే తప్ప అభివృద్ధి చేయలేదని టీ జీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి సదాశివపేట మండల పరిధి ఎల్లారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారుల ఇంట్లో వండిన సన్న బియ్యం అన్నాన్ని లబ్ధిదారులతో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రజలు పురుగులు అన్నం తిన్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టామని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున చౌకధర దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడిల రామ్ రెడ్డి, మండలాధ్యక్షుడు చాట్ల సిద్ధాన్న, సీఐ మహేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు బిట్ల ప్రేమ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లైంగిక దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

- రైళ్లలో మహిళలపై పెరిగిపోతున్న లైంగిక దాడులు
- ఎస్‌పీఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ సాయమ్మ



నవతెలంగాణ-జోగిపేట

రక్సెల్-సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో అర్ధరాత్రి వాష్ రూమ్‌కు వెళ్లిన ఆటీజం కలిగిన(వికలాంగురాలు) బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ఎన్‌పీఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ సి సాయమ్మ డిమాండ్ చేశారు. శనివారం ఆమె జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. మార్చి నెలలో మేడ్చల్‌కు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో బాలికపై అత్యాచార యత్నం ఘటన మరువకముందే మళ్ళీ ఆటీజం కలిగిన వికలాంగురాలిపై లైంగిక దాడి జరగడం దారుణమన్నారు. రైలుల్లో మహిళలకు భద్రత లేదనే దానికి ఈ మధ్యలో జరిగిన ఘటనలే నిదర్శనం. రైల్వే భద్రత వైఫల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నయన్నారు. రైలల్లో పోలీస్ భద్రత పెంచాలి. మహిళలకు రక్షణ కల్పించేందుకు

నియోజకవర్గంలో సగం మందికి రుణమాఫీ కాలేదు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- యూనియన్ బ్యాంక్ సందర్శన



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్ధిపేటలో మూడు రీజినల్ బ్యాంక్ కార్యాలయాలు ఏర్పాటు కావడం సంతోషమని.. కానీ నియోజకవర్గంలో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని యూనియన్ బ్యాంక్ రీజనల్ కార్యాలయ బ్యాంక్‌ను శుక్రవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులతో కాసేపు ముచ్చటించారు. సిద్దిపేట జిల్లాలో 2023 నాటికీ 2లక్షల 9 వేల 93 క్రాప్ లోన్ అకౌంట్స్ ఉన్నాయని.. అందుకు రూ.2,026కోట్లు డబ్బులు అవసరం ఉందన్నారు. రుణమాఫీ చేసిన అకౌంట్స్ 1లక్షా 11వేల 386 కాగా రూ.938 కోట్ల డబ్బులు నేరుగా రైతు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. అంటే ఇంకా వేయికోట్ల ఋణ మాఫీ సిద్దిపేట జిల్లాలో జరగాల్సి ఉందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 40 వేల మంది రైతులకు గాను 20 వేలమంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నా రు. సగం మంది రైతులకే మాఫీ అయిందన్నారు. వ్యాపారం లెక సేవింగ్స్ అమౌంట్ కూడా బ్యాంక్‌ల్లో తగ్గిందన్నారు. సిద్దిపేటలో ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్ మూడు బ్యాంక్‌ల రిజనల్ కార్యాలయాలు ఇక్కడే ఏర్పాటు చేసుకున్నామని, దీని ద్వారా నిజామాబాద్, వరంగల్ ప్రాంతలకు వెళ్లే వ్యయప్రయాసలు తగ్గాయన్నారు. రైతులకు, వ్యాపారస్తులకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు. సిద్ధిపేటలో అన్ని రకాలుగా బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, బ్యాంక్ హబ్‌గా సిద్ధిపేట మారిందన్నారు. సిద్ధిపేటలో యూనియన్ బ్యాంక్, ఎస్‌బిఐ ట్రైనింగ్ సెంటర్స్ కూడా పెట్టించమన్నారు.

అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు లారీల పట్టివేత



నవతెలంగాణ-చౌటకూర్

అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు లారీల పట్టుకున్నట్లు పుల్కల్ ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌటకూర్ మండలంలోని జాతీయ రహదారి నేషనల్ హైవే 161పై ఉన్న తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద పుల్కల్ పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వచ్చిన GJ08Y8776, KA 38A4584 నెంబర్లు గల రెండు లారీలను ఆపి పరిశీలించగా అందులో సుమారు 550 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ లారీలు హైదరాబాద్ నుంచి నాందేడ్ వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. లారీలను పుల్కల్ పోలీస్ స్టేషన్ కు తరలించి జిల్లా పౌరసరఫరాల అధికారికి సమాచారం అందించగా అధికారులు వచ్చి బియ్యాన్ని సంగారెడ్డికి తరలించారు. అక్కడి నుంచి లారీలను పుల్కల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విధంగా అక్రమ రేషన్ బియ్యం ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బస్సులో కొకెయిన్ తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని చిరాకుపల్లి చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఎక్సైజ్ చెక్‌పోస్ట్ నందు శనివారం ఉదయం పీపీఎస్ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన బస్సులో ప్రయాణిస్తున్నటువంటి డ్రైవర్ చంద్రశేఖర్ బస్సులు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా అటు ఇటు తిరుగుతున్నాంతో ఆయనను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆయన వద్ద 10.30 గ్రాముల నిషేధిత మత్తు పదార్థం కొకెయిన్ లభించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరవధిక సమ్మెలు

- 59వ రోజుకు చేరిన సమ్మె



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దు అంటూ శనివారం 59వ రోజు నిరవధిక సమ్మెలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని గత రెండు నెలలుగా పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కూరగాయల పంటలు పండించడంలో నల్లవల్లి పంచాయతీ రైతులు ముందుండి వివిధ రకాల కూరగాయలు పాలు, పెరుగు తదితర వస్తువులను హైదరాబాద్కు ఎగుమతి చేస్తున్న తమ ప్రాంతంలో డంపు యార్డు ఏర్పాటు చేయడం బాధాకరమైన విషయమన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి రైతుల, మహిళల పిల్లలు అనారోగ్యాల బారిన పడి ఇబ్బందులకు గురవుతామని పాలకులు గమనించి వెంటనే యార్డ్ ను రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు

హరితసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ మొగిలి అనిల్‌రెడ్డి కుమారుడు వశిష్టరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని అలిరాజ్‌పేట్ గ్రామంలోని తన నివాస పరిధిలో శనివారం మొక్కలు నాటారు. సిద్దిపేట జిల్లా హరితసేన అధ్యక్షులు చెప్యాల రాజేశ్వర్‌రావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి.. ప్రతీ ఒక్కరు రేపటి తరాల కోసం మొక్కలు నాటాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. హరితసేనలో భాగంగా తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందన్నారు. రేపటి తరాలకు ఆస్తులు ఇచ్చినా.. ఇవ్వకపోయినా మంచి ప్రకృతిని, పచ్చని చెట్లను ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆక్సిజన్ కావాలన్నా. పక్షులు, జంతువులు బతకాలన్నా మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో తమకు అవకాశం కల్పించిన సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్, కర్రే తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి, ఎర్రవల్లి శేఖర్, పెద్దల కరుణాకర్ రెడ్డి, ఏనుగుల సత్తిరెడ్డి, మొగిలి లోకేష్ రెడ్డి , మొగిలి లక్ష్మీభీమరి మహేష్, సుధాకర్, పండుగ వెంకట్, మాచన్న గారి మధుసూదన్ రెడ్డి,ధ్యాప కరుణాకర్, మాజీ ఎంపీటీసీ మొగిలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సమక్షంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్‌తో పాటు బీజేపీలో చేరిన మాజీ సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, బసవరాజ్ పటేల్, సంగు పాటిల్, భూమన్నలు మాజీ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే మాణిక్ రావు తెలిపారు. శనివారం హైదరాబాద్లోని మంత్రి నివాసంలో జరా సంఘం కోహిర్ మండలాలకు చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారని అన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంహెచ్ చైర్మెన్ శివకుమార్, నాయకులు నామ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్

- ఎస్సీ, ఎస్టీలపై పెరుగుతున్న దాడులు, అత్యాచారాలు
- ఏప్రిల్‌లో మహనీయుల జయంతోత్సవాలు
- పూలే, అంబేద్కర్ జయంతి... బీటీ రణదీవె వర్ధంతి
- సీఐటీయూ ఆధ్వర్యంలో సెమినార్లు, బైక్‌ర్యాలీలు, సహపంక్తి భోజనాలు
- ప్రతిఘటనా పోరాటాలకు పిలుపునిచ్చిన కేవీపీఎస్

శ్రమ దోపిడీ, సామాజిక అణచివేత, వివక్షలపై పోరాటం


నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉంది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ముందుకెళ్తున్నా ఇప్పటికీ తోటి మనిషిని మనిషిగా చూడని దుస్థితి కొనసాగుతోంది. ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలు దక్కకుండా చేసిన పాలకుల విధానాల వల్ల కులం, మతం, ప్రాంతం, లింగ బేధాలు బలమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇలాంటి సామాజిక రుగ్మతులు ప్రజల్ని, కార్మికులు, కర్షకుల్ని ఐక్యం కాకుండా చేస్తున్నాయి. అందుకే అన్ని రకాల దోపిడీ, సామాజిక అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడే క్రమంలోనే సామాజిక న్యాయ సాధన కోసం ఏప్రిల్ మాసంలో ప్రత్యేక క్యాంపెయిన్‌ను ప్రజా సంఘాలు చేపట్టాయి. మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాల సందర్భంగా సెమినార్లు, సదస్సులు, ర్యాలీలు, సహపంక్తి భోజనాలు, ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించేందుకు సీఐటీయూ, కేవీపీఎస్, వృత్తిదారుల సంఘాలు పూనుకున్నాయి.

ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామిక ప్రగతిని సాధిస్తోంది. పెట్టుబడిదారులు పరిశ్రమలు నెలకొల్పి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు. మరో పక్క పాతకాలం నాటి సామాజిక రుగ్మతులు ఇప్పటికీ పల్లెల్ని వీడట్లేదు. భూస్వామ్య భావజాలం బలంగా ఉండడంతో ఇప్పటికీ దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. కుల వివక్ష, సామాజిక అణచివేత తప్పట్లేదు. నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్‌చెరు, గజ్వేల్, మెదక్, జహీరాబాద్ వంటి ప్రాంతాల్లో కులం పేరిట దూషణలు, రచ్చబండల వద్ద దళితుల్ని కూర్చోనీయకపోవడం వంటి వివక్ష కొనసాగుతుంది. కులాంతర వివాహాలు చేసుకున్నారన్న నెపంతో దాడులు చేస్తున్నారు. ఊర్లో కుల వృత్తిగా డప్పులు కొట్టలేదన్న పేరుతో భాణామతి నెపం మోపి గ్రామ బహిష్కరణలు చేస్తున్నారు. ప్రశ్నిస్తే మూకదాడులకు పాల్పడుతున్నారు. అమాయక గిరిజన మహిళలపై అత్యాచారాలు చేయడం వంటి దుర్ఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయి. మరో పక్క మహిళలపై వరుస అత్యాచార సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సామాజిక రుగ్మతుల్ని నిర్మూలించడంతో పాటు సామాజిక న్యాయం కోసం పోరాడి అనేక హక్కులు, అవకాశాలు, చట్టాల్ని సాధించిన మహనీయుల ఆశయాలకు భిన్నంగా క్షేత్ర పరిస్థితులున్నాయి. చట్టాలున్నా ఇప్పటికీ కుల వివక్ష, అణచివేత, శ్రమ దోపిడీ యదేచ్ఛగా కొనసాగు తున్న పరిస్థి తుల్లో సీఐటీయూ, కేవీపీఎస్ వంటి ప్రజాసంఘా లు ఏప్రిల్ మాసంలో అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహి స్తున్నాయి.

సీఐటీయూ ఆధ్వర్యంలో క్యాంపెయిన్

అఖిల భారత మహాసభ ఇచ్చిన పిలుపు మేరకు సమాజంలోని అన్ని రకాల దోపిడీ, అణచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా



పోరాడి శ్రామిక వర్గాన్ని విముక్తి చేయాలని సీఐటీయూ సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తుంది. ఈ నెల 6 నుంచి 14 వరకు ఈ క్యాంపెయిన్‌ను సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించేందుకు మూడు జిల్లాల సీఐటీయూ కమిటీలు ఏర్పాట్లు చేశారు. 6న కార్మికోద్యమనేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదివే వర్ధంతి, 10న శ్రామిక మహిళా సమస్యలపై పోరాడిన ఉద్యమ నేత విమల రణదివే జయంతి, 11న సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే జయంతి, 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతులను నిర్వహించనున్నారు. పారిశ్రామిక ప్రాంతాలైన పటాన్‌చెరు, బొల్లారం, బొంతపల్లి, పాశమైలారం, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, మనోహ రబాద్, పుల్కల్, చేగుంట, రామాయంపేట, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక వంటి ప్రాంతాల్లో సీఐటీయూ కమిటీల ఆధ్వర్యంలో మహనీయుల జయంతి, వర్ధంతుల్ని నిర్వహించనున్నారు. సామాజిక న్యాయ సాధన యాత్ర పేరుతో ఈ నెల 13న జిల్లా కేంద్రాల్లో 15 కిలో మీటర్ల బైక్ ర్యాలీలు నిర్వహించనున్నారు. ఈ నెల 8-10 తేదీల్లో అనుబంధ యూనియన్ల కార్మికుల నుంచి సా మాజిక సంఘీభావ నిధిని వసూలు చేయనున్నారు.

ప్రతిఘటనా పోరాటాల్లో కేవీపీఎస్

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ సామాజిక అణచివేత, కుల వివక్ష, దాడులు, దౌర్జన్యాలకు ప్రతిఘటిస్తూ కేవీపీఎస్ అనేక ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించింది. ఇటీవల మూడు జిల్లాల్లోనూ అనేక చోట్ల దళితులపై దాడులు జరిగాయి. గ్రామ బహిష్కరణలు చేశారు. అలాంటి సంఘటనలపై స్పందించిన కేవీపీఎస్ ప్రతిఘటనా పో రా టా లం నడిపింది. మనోహరబాద్ మండలంలో దళిత కుటుంబం ఊర్లో శుభ, అశుభ కార్యాలకు డప్పులు కొట్టట్లేదన్న వంకతో చదువుకున్న కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారు. ఆ సంఘటనపై కేవీపీఎస్ స్పందించి పోరాడింది. ఆందోల్ నియోజకవర్గంలో భూ కబ్జాలపై పోరాడిన సామాజిక ఉద్యమ నాయకుడు సంజీవయ్యపై సినీ నిర్మాత మురళీకృష్ణ తన అనుచరులతో చేయించిన దాడికి వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడింది. నారాయణఖేడ్, సదాశివపేట, పటాన్‌చెరు ఏరియాలోనూ కేవీపీఎస్ దళితుల పక్షాన నిలబడింది. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు 14న అంబేద్కర్ జాతర పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు, సభ నిర్వహించనుంది. ఇటీవల సదాశివపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన నాటిక ప్రదర్శన నిర్వహించారు.

సమానత్వం, సామాజిక న్యాయం కోసం పనిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.
- సంగారెడ్డి లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సమానత్వం సామర్థ్య న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి భారత మాజీ ఉప ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ ,సైన్సు టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . శనివారం ఆర్ అండ్‌బీ కార్యాలయ సమీపంలో షెడ్యూల్డ్ కులా ల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ. జయంతి వేడుకలకు హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన సేవలను, త్యాగా లను స్మరించుకున్నారు. టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూ రు, అధికారులు వివిధసంఘాల ప్రతినిధులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడిగా, మాత్రమే కాకుండా స్వాతంత్రానంతరం భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడు అన్నారు . అత్యధిక కాలం భారత క్యాబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కు దక్కుతుందన్నారు. భారత ఉప ప్రధానమంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రి, రక్షణ మంత్రిగా, రైల్వే మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించిన మహనీయుడు అని అన్నారు. అలాంటి మహనీయుని సేవలను స్మరించుకోవడం భవిష్యత్ తరాలకు గుర్తుకు తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా భారత దేశ చరిత్రలో బాబు జగ్జీవన్ రామ్ స్థానం చిరస్థాయిగా నిలిచింది అన్నారు.

ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. డా " బాబు జగ్జీవన్ రామ్ ఈ పదవి లో కొనసాగిన ఆ పదవికి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి అన్నారు. ఆయ న వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో భారత దేశంలో హరిత విప్లవం కొనసాగించాల న్నారు. శాఖ మంత్రిగా ఇండోపాక్ యుద్ధంలో భారత గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలన్నారు రైల్వే శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి రైల్వేలను లాభాల పట్టించారు. ఆధునిక భారత నిర్మాణం ఆయన పాత్ర మరువలింగం సుదీర్ఘకాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసే ఆయన బాధ్యతలు చేపట్టిన పదవులకే వన్నెతెచ్చిన మహనీయుడు అన్నారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటితరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆదర్శాలను ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.

ఈ సందర్భముగా సంగారెడ్డి , కల్వకుంట రోడ్డులో ఏర్పాటుచేసిన డా "



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సభలో టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడారు. బాబు జగజ్జీవన్ రామ్ సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నదని, కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయన్నారు.యువత ఆయన జీవితం నుండి ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నిర్వహించిన జయంతి కార్యక్రమంలో వక్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య , జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రామాచారి , వివిధ శాఖల అధికారులు, బహుజన సంఘాల ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పడినప్పటికీ జ్యుడిషరీ సమస్యలు పరిష్కారం కాలేవు

- కేసుల పరిష్కారానికి అదనపు కోర్టులే మార్గం
- 17 వందల పోస్టులను త్వరలో భర్తీ చేస్తున్నాం
- జహీరాబాద్‌కు మరో కర్టు మంజూరుకు కృషి
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.శ్రీ సుధా



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఉన్నటువంటి సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సుధా అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలో అదనపు సివిల్ జడ్జి కోర్ట్‌ను హై కోర్ట్ జడ్జిలు జస్టిస్ పి. శ్రీ సుధ, జస్టిస్ అనిల్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ కోర్టులో 4500 కేసులు పెండింగ్లో ఉండడం సాధారణమైన విషయం కాదన్నారు. జహీరాబాద్‌కు ఇంకో అదనపు కోర్టు మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదనపు జిల్లా కోర్టు మంజూరు చేసేందుకు కొన్ని పరిధిలు ఉన్నాయి. ఇక్కడనుంచి 500 అప్పిల్స్ ఉండాలి. అప్పుడు మాత్రమే ఈ విషయం చర్చకు వస్తుందన్నారు. రాష్ట్రంలో నూతనంగా కోర్టుల ఏర్పాటు కావలసిన టువంటి ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయి. త్వరలోనే 1700 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇస్తామనారు. ఒకటి ఒకటిగా సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. బార్ కౌన్సిల్, బెంచ్ కలిసి ఒకరికి ఒకరు సహకరించుకొని కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఉన్నాయని న్యాయం కోసం కోర్టుకు వచ్చినటువంటి వారికి అన్యాయం చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా వచ్చినటువంటి పార్కింగ్ సమస్య పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్కు సూచించారు. స్థానిక సీనియర్ న్యాయవాది పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్‌లో 1951లో కోర్టును ఏర్పాటు చేసి నాటి నుంచి దశలవారీగా ఇక్కడి కోర్టు అభివృద్ధి చెందుతూ సీనియర్ సివిల్ కోర్టును 2007లో మంజూరు చేశారు. జహీరాబాద్ కు జిల్లా అడిషనల్ కోర్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా జడ్జి భవాని చంద్ర మాట్లాడుతూ.. జిల్లాలోని జిన్నారంలో నూతన భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించడం జరిగింది నిధుల మంజూరు కోసం హైకోర్టుకు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో క్రిమినల్ సివిల్ కేసులు చాలా పెండింగ్లో ఉన్నాయి ఈ కేసులన్నీ సత్వరంగా పరిష్కారం కావాలంటే అదనపు కోర్టుల ఏర్పాటు పరిష్కారమని అన్నారు. సీనియర్ న్యాయవాదులు దిగంబరావ్ జోషి ,అశోక్ పాటిల్ లకు రాష్ట్ర జడ్జిలు సన్మానం చేశారు. సబ్ కోర్టును ప్రారంభించిన అనంతరం కోర్టు ఆవరణలో జడ్జిలు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అదరపు కోర్టు భావన ప్రారంభోత్సవానికి వచ్చినటువంటి హైకోర్టు జడ్జీలు పి. శ్రీ సుధా, అనిల్ కుమార్ జూకంటి లకు పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ సివిల్ జెడ్ సూరి కృష్ణ, జూనియర్ సివిల్ జెడ్ మదనీ, జిల్లాలోని సంగారెడ్డి, నారాయణఖేడ్, జోగిపేట్, జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఆర్డీవో రామ్ రెడ్డి, తాసిల్దార్ దశరథ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు-దౌల్తాబాద్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మార్చాలి

- గుంతల మయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి
- సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐనోల్ నుంచి పటాన్‌చెరు వరకు పాదయాత్ర



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్‌చెరు నుంచి ఇంద్రేశం మీదుగా దౌల్తాబాద్ వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిన రహదారికి వెంటనే మరమ్మత్తులు చేపట్టడంతో పాటు, నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఐనోలు నుంచి పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బి.నాగేశ్వరరావు, ఏరియా కమిటీ సభ్యులు పి.పాండురంగారెడ్డిలు మాటాడుతూ.. అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్డును వెంటనే నాలుగు లైన్ల రోడ్డుగా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఇంద్రేశం ప్రాంతం రోజురోజుకు శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలో సాయి, సిటిజెన్, మహదేవపురం, రాయల్, పిఎన్ఆర్ టౌన్షిప్, నవ్య, వీకర్, జిహెచ్ఎంసి ఇంద్రపురి, జర్నలిస్టు, ఇతర కాలనీలు ఏర్పడి వేలాదిమంది ప్రజలు నివసిస్తూ లక్షల రూపాయల్లో టాక్స్ చెల్లిస్తున్నారన్నారు. ఈ రహదారి గుండా బచ్చు గూడెం, రామేశ్వరం బండ, కొడకంచి, జిన్నారం, ఐనోలు, పెద్ద, చిన్న కంజర్ల, శివానగర్ ఇతర గ్రామాలకు రోజువారిగా వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం చేస్తుంటారని తెలిపారు. గుంతలు పడిన రోడ్డుకు మరమ్మత్తుల కోసం రూ. 5 కోట్ల ప్రతిపాదనలు పంపినామని ఆర్అండ్‌బి అధికారులు చెబుతున్నప్పటికీ, నేటికీ ఆచరణ అమలు కాలేకపోయిందన్నారు. ముత్తంగి రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు నుంచి పెద్ద కంజర్ల శివానగర్ చౌరస్తా వరకు హెచ్ఎండిఏ వారు రూ.20 కోట్లతో 2021లో ప్రతిపాదనలు పంపిందన్నారు. ప్రజా ప్రతినిధుల ఆలసత్వంతో, మంజూరు చేసిన పనులు ప్రారంభించకపోవడంతో నిధులు వెనక్కి వెళ్ళిపోయాయన్నారు. ఈ రహదారి మరమత్తులు చేపట్టే విధంగా స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరారు. ఇప్పటికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు, రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ ఆధ్వర్యంలో ధర్నా, మెమోరండాలు, సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రోడ్డు సమస్యను వెంటనే పరిష్కారం కోసం ఈ ప్రాంత ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎండి వాజీద్ అలీ, జార్జి, వెంకట్రాంరెడ్డి, వీరస్వామి, వెంకట్ దాసు, బలరాం, చంద్ర కిరణ్ సింగ్, జార్జ్, రామచంద్ర మూర్తి, రాములు, మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నిధులను జమ చేయాలి

నవతెలంగాణ-బెజ్జంకి

రెండవ విడత దళిత బందు లబ్ధిదారులకు గత ప్రభుత్వం మంజూరీ చేసిన రూ.3 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయాలని దళిత బందు రాష్ట్ర సలహాదారు డీటీ బాలనర్స్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు.

అంగవైకల్యాన్ని జయించి డాక్టరేట్ పొందిన శారద



నవతెలంగాణ-కొండపాక

పట్టుదల అకుంటిత దీక్ష సాధించాలని తపన లక్ష్య సాధనకు ఎన్నికష్టాలు ఎదురైనా ఎదుర్కొనే శక్తి ఉంటే ఏదైనా సాధించవచ్చు. కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తోట శారద అనే యువతీ శారీరకంగా అంగవైకల్యం ఉన్నప్పటికీ మానసిక బాధకు గురికాకుండా కృషితో ప్రణాళికాబద్ధంగా తాను సాధించాలనుకున్న పిహెచ్‌డి సాధించాలన్న తపనతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించింది. శారద కాకతీయ యూనివర్సిటీలో అయిత చంద్రయ్య సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపై పిహెచ్‌డి పూర్తి చేసింది. కాకతీయ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పట్టా పొందారు.

అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



-డబుల్ బెడ్ రూమ్ లు పంపిన చేయాలి
-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి, సదాశివపేట్, జహీరాబాద్, పటాన్చెరు ఉన్న ప్రభుత్వ భూములలో పేదలకు ఇండ్ల స్థలలు ఇవ్వాలని కోరారు. జిల్లాలో పూర్తి చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబంకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చిన నేటికీ నేర వేరలేదని విమర్శించారు. అద్దెలు కట్టలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విదంగా అర్హులైన పేదలందరికి ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, బియ్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.


సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం, మండలం కంది, కొండాపూర్ మండలాలకు చెందిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం రూ.3060000 విలువగల 110 చెక్కులల్లో కంది మండలం 22 చెక్కులు రూ. 568500, కొండాపూర్ మండలం 42 చెక్కులు రూ. 1242500, సంగారెడ్డి మండలం 13 చెక్కులు రూ. 284000, సంగారెడ్డి టౌన్ 27 చెక్కులు రూ. 192500, పంపిణీ చేశామన్నారు. మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి సీఎంఆర్‌ఎఫ్ పత్రాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి, విటల్, కంది మండల కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

అక్రమంగా ఎర్రరాయి తరలిస్తున్న మూడు లారీలు సీజ్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎర్రరాయిని తరలించినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో హుస్సెల్లి చెక్ పోస్ట్ దగ్గర హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ తోటి సిబ్బందితో వాహన తనిఖీలు చేపడుతుండగా గణేష్‌పూర్ గ్రామం నుంచి మూడు లారీలు అక్రమంగా ఎర్రరాయిని తరలిస్తుండగా వాటిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టి లారీలను హద్నూర్ పోలీస్ స్టేషన్ తరలించి సీజ్ చేశారు. లారీల వివరాలు అడగగా ఎర్ర రాయికి సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు వారి దగ్గర లేనందున, అక్రమంగా ఎర్ర రాయిని తరలిస్తున్న ఆ మూడు లారీలను స్వాధీన పరుచుకొని న్యాల్ కల్ మండల తహసీల్దార్‌కు తగు చర్యలు గురించి అప్పగించడమైనదని ఎస్సై చల్ల రాజశేఖర్ పేర్కొన్నారు.

శ్రీరామ మందిరాన్ని పరిశీలించిన టీజీఐఐసి చైర్మెన్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

శ్రీరామనవమి సందర్భంగా శనివారం సదాశివ పేట పట్టణంలో గల శ్రీరామ మందిరాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను నిర్మల జయప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. పట్టణ మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజ్ గౌడ్, గుండు రవి, నాయకులు చిరు, బిట్ల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

రాష్ట్రంలో వెనుకబడిన నియోజకవర్గం నారాయణఖేడ్ ప్రాంతమని, స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాతం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాగా ఉన్నదని, ఈ నియోజకవర్గంలో ఎన్నికలు మొదటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎక్కువ పర్యాయాలు విజయం సాధించారని మా ప్రాంత ఎమ్మెల్యే ఇట్లు సంజీవరెడ్డిని మంత్రివర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవి ఇవ్వాలని ఈ సమావేశంలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రామ్ రాజన్ గౌడ్,కల్లు గీత సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ వి నరేందర్, తదితరులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

తహసీల్దార్ దశరథ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దశరథ్‌కు వివిధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. గతంలో జహీరాబాద్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన దీప్తి బదిలీ కావడంతో దశరథ్ పదోన్నతిపై తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడంతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఆయా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డమీది విజేందర్ రెడ్డి, సద్రుద్దీన్ , మహేందర్, జగదీశ్వర్, ప్రభాకర్, నర్సింలు, రాజు, చంద్రకాంత్, నజీర్, ఎజాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.


పండుగలు శాంతియూతంగా చేసుకోవాలి:ఎస్ఐ



నవతెలంగాణ-మనూర్

పండగలు శాంతి యూతంగా నిర్వహించుకోవాలని నాగల్గిద్దా ఎస్ఐ సాయిలు అన్నారు. శనివారం మండలంలోని మోర్గి గ్రామంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరామనవమి సందర్భంగా ర్యాలీ తీసిన ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా గొడవలు జరుగకుండా గ్రామస్థులు కలిసి మెలిసి పండుగ చేసుకోవాలని సూచించారు. ఎవరైనా గొడవలు చేస్తే చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


వివాహిత అదృశ్యం



-భర్తతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన వివాహిత
నవతెలంగాణ-సంగారెడ్డి

భర్తతో గొడవపడినా భార్య ఇంట్లో నుండి వెళ్లిపోయిన ఘటన సంగారెడ్డిలో చోటుచేసుకుంది.పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణం లోని భగత్ సింగ్ నగర్ కి చెందిన కుమ్మరి సుగుణమ్మ (40) తన భర్త నారాయణ తో సంసార విషయంలో గొడవ పడి కొట్లాడి ఇంట్లో నుండి గత నెల 31న ఉదయం 10 గంటలకు వెళిందని తెలిపారు. సుగుణమ్మ గురించి వివిధ చోట్ల వెతికి తన వద్ద ఉన్న ఫోన్ నెంబర్ 7660829904 కి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో తన బంధువులకు ఇతరులకు తన భార్య గురించి అడిగి తెలుసుకుని ఎక్కడ జాడతలేకపోవడంతో శనివారం ఈనెల 5న పోలీస్ స్టేషనులో దరఖాస్తు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా కొతారి నర్సింలు



-జిల్లా సహాయ కార్యదర్శిగా గణపతి ఎన్నిక
నవతెలంగాణ-సంగారెడ్డి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశంలో నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా కొతారి నర్సింలు, జిల్లా సహాయ కార్యదర్శిగా గణపతినీ ఎన్నుకున్నారు. జిల్లాలోని నారాయణఖేడ్ ప్రాంతంలో సామాజిక సమస్యలు దళితుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నారు. వీరిద్దరిని జిల్లా ఆఫీస్ బేరాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు న్యాయవాది సుభాష్, బి.రాజు, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, గంగమణి, జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్, గంగారం, సిద్దు, జయరాం, శ్రీనివాస్ ,దత్తు, చంద్రశేఖర్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఆర్ మార్ట్‌లో ఇడ్లీ రవ్వలో పురుగులు



-పర్యవేక్షణ లేని అధికారులు
నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ పట్టణంలోని ఎస్‌ఆర్‌ఆర్ మార్ట్‌లో ఇడ్లీ రవ్వ తీసుకోవడం జరిగిందని అందులో పురుగులు వచ్చాయని బాధితుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని బాధితుడు తెలిపారు. గతంలో ఆ మార్టులోనే అధిక ధరలు వేసి ప్రజలపై భారాలు వేశారని పెద్ద గొడవ కూడా జరిగిందని నియంత్రణ లేకుండా ధరలు పెంచి ప్రజలపై వేస్తున్నారని అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలో వివిధ హెూటల్స్ షాప్స్ పరిశుభ్రత పాటించకుండా యదేచ్ఛగా నడుపుతున్నారని, వాటిపై ఫిర్యాదులు చేసిన అధికారులు స్పందించడం లేదని బాధితులు వాపోతున్నారు.

యువత డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



• బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



















నవతెలంగాణ-సంగారెడ్డి

డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి మంత్రి దామోదర రాజనరసింహతో కలసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో... స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్‌రామ్ 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వతంత్ర్యానంతరం రక్షణ శాఖ మంత్రిగా పదవి అధిష్టించి, దేశానికి ఎంతో సేవ చేశారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవితమే ఒక పాఠశాల వంటిది అని అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డియస్పీ సత్తయ్య గౌడ్, ఎఆర్.డియస్పీ నరేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను సదాశివపేట పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరవలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, నాయకులు చుక్కల నాగరాజ్, శివరాజ్ పాటిల్, గొంగులూరి ప్రభు, మాజి మున్సిపల్ కౌన్సిలర్‌లు ఆకుల శివ, విద్య సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పటాన్ చెరు: దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామంతో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ముఖ్యంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండాపూర్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బి.అశోక్ మాట్లాడుతూ.. సమర యోధుడు, సంఘ సంస్కర్త,ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారన్నారు. పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పద వులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా పనిచేశారని, దేశం గర్వించ దగ్గ మహా నేత అని కొనియాడారు. ఆయన డిప్యూటీ ప్రధానమంత్రిగా 1977 నుంచి 1979 వరకు కొనసాగరని దేశ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్ : సమ సమాజ ఏర్పాటుకు బాబు జగ్జీవన్ రామ్ చేసినటువంటి కృషి ఎనలేనిదని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. శనివారం కోహిర్ మండలంలోని చింతలగట్టు చౌరస్తా వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఆయన అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత దేశ పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక కాలం పార్లమెంటేరియన్‌గా పని చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి , ఎంపీటీసీ మల్లన్న పాటిల్, హుగ్గేలి రాములు , ఏఎంసీ డైరెక్టర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మునిపల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహిచారు. జయంతిని పురస్కరించుకొని మండలంలోని బుదేరా చౌరస్తాలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బహుజన నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా ,నర్సింలు, సుధాకర్, బాగయ్య, రాజు, పాండు, నగేష్, జనార్దన్, దుర్గయ్య, భాస్కర్, చంద్ర య్య, రాములు, విజయ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ బాలరాజు.. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అంటరానితనాన్ని నిర్మూలించడం కోసం 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన కృషి త్యాగాన్ని గుర్తు చేసుకోవడం గర్వకారణం అన్నారు.

మేళాసంఘం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పెంటయ్య.. జగ్జీవన్ రామ్ చదువుకునే పాఠశాలలో అక్కడి ప్రిన్సిపల్ రెండు నీటి కుండలను ఉంచేవారు, జగ్జీవన్ రామ్ హిందూ కుండలోని నీరు తాగాడు అది తెలుసుకున్న ప్రిన్సిపల్ మూడు నీటి కుండలు పెట్టడం ప్రారంభించారు, ఒకటి హిందువులకు, రెండవది ముస్లింలకు, మూడవది అంటరాని తరగతి వారికి, అయన ఆ కుండలు పగలగొట్టి నిరసన తెలిపాడు. ఇలా అనేక విషయాల్లో పోరాటం చేస్తూ మహాత్మా గాంధీ ప్రారంభించిన అంటరానితనం వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నారు అని కొనియాడారు.

నవతెలంగాణ-చౌటకూర్ : మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆయనకు తహసిల్దార్ కిరణ్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేశారని, ఎక్కువ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వర్కల రమేష్, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు మనోజ్, సుకుమార్, చక్రపాణి, పాల్గొన్నారు. సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీ నందు బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పావని, మాజీ ఎంపీటీసీ మాణిక్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి టీచర్ కవిత, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, సీనియర్ మేట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట: మాజీ భారత ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శనివారం జోగిపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ డీబీ నాగభూషణం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు చాపల వెంకటేశం, బీర్ల శంకర్, లక్ష్మణ్, మొగులయ్య, డాకుర్ శంకరయ్య, దుర్గయ్య, గోపాల్, కుమార స్వామి, పక్రొద్దీన్, పహీం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం: స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని రామచంద్రాపురంలోని మహారత్న కంపెనీలో ఒకటైన భేల్ కంపెనీలో ఘనంగా నిర్వహించారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెవి రాజా , జనరల్ మేనేజర్లు, యూనియన్ నాయకులు, అసోసియేషన్ సభ్యులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సదర్భంగా వారు బెస్ట్ పార్లమెంటేరియన్‌గా దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను వారు కొనియాడారు. రామచంద్రాపురం డివిజన్లో కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. జగ్జీవన్ చిత్రపటానికి కార్పొరేటర్, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను అక్కడికి వచ్చిన వారు స్మరించుకున్నారు. బడుగు బలహీన వర్గాలకు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావిన్ గౌడ్, బైకన్ సాయిలు యాదవ్, పీటర్, సి ప్రభాకర్, మంగలి మనయ్య, రవి, కుమ్మరి మనయ్య కిషోర్ ముదిరాజ్, కృష్ణ, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ స్ఫూర్తితో కులవివక్ష అసమానతలపై పోరాటాలు



-జిల్లాలో పెరిగిపోతున్న దళితులపై దాడులు
-కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
నవతెలంగాణ-సంగారెడ్డి

బాబు జగ్జీవన్ స్ఫూర్తితో కులవివక్ష అసమానతలపై పోరాటాలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచి కుల వివక్ష అసమానతలపై పోరాటాలు నిర్వహించారన్నారు. స్ఫూర్తితో కులవివక్ష అసమానతలపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. సుదీర్ఘకాలం 40 సంవత్సరాల పాటు ప్రజా ప్రతినిధిగా అనేక హెూదాల్లో సేవచేశారని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడినారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. అగ్రకులాలకు చెందిన వ్యక్తులు దళితుల భూములు కాజేయాలని చూస్తున్నారన్నారు. పేరుకే చట్టం అందరికీ సమానమని అంటున్నారని కానీ దళితులపై దాడులు జరుగుతున్న దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా దళితుల సమస్యలపై పోరాడిన నాయకుడు పల్లె సంజీవయ్యపై దాడికి కారణమైన వెంకట మురళీకృష్ణ ను తక్షణమే అరెస్టు చేయాలని జిల్లాలో దళితులపై దాడులు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, న్యాయవాది సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, దాసు, నాయకులు శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతంతోనే సామాజిక న్యాయం



-టీఎస్ యూటీఎఫ్
నవతెలంగాణ-సంగారెడ్డి

బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రక్కన ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో " సామాజిక న్యాయం- మన కర్తవ్యం"అనే అంశంపై కన్వీనర్ బి.సాయితేజ అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞానమంజరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామన్నారు. సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమని నమ్మి సామాజిక న్యాయం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను విస్మరించడం వల్ల, ప్రభుత్వాలు చేసిన చట్టాల అమలు మందుకొడిగా ఉండడం వల్లనే సామాజిక న్యాయం సాధ్యం కాలేద న్నారు. ఎన్ఈపి- 2020 పేరుతో విద్యను పూర్తిగా కార్పొరేట్, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి పేద ,బలహీన, బడుగు వర్గాల పిల్లలకు కనీస స్థాయి విద్యను కూడా దూరం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. దేశ ప్రజల్లో కుల, మతపరమైన వైశ్యామ్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి తద్వారా దేశంలో సామాజిక న్యాయం కుంటుపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి.శ్రీనివాసరావు, కార్యదర్శిలు బి.సాయితేజ, ఆర్. సింహాచలం, చందర్ రాథోడ్, నాయకులు బి.కమలాకర్ రావు, బి.అశోక్, రవి, ఏ. వెంకయ్య, నరేందర్, నాగేశ్వరరావు, సంతోష్, జి. ప్రభాకర్, ఏం. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేతకీ ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు



నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని శనివా రం తెలంగాణ హైకోర్ట్ న్యాయ మూర్తులు జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి జస్టిస్ పి.శ్రీసుధ, సంగారెడ్డి జిల్లా సెషన్ కోర్ట్, న్యాయమూర్తి భవాని చంద్ర, జహీరాబాద్ సివిల్ కోర్ట్ జడ్జి శ్రీధర్‌లు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివలింగా నికి అభిషేకం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఈఓ శివరుద్రప్ప శాలువా పూలమాల తో సన్మానించి పార్వతీ సంగమేశ్వర స్వామి చిత్ర పటాలను బహుకరిం చారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జహీరాబాద్? ఆర్డీఓ రాంరెడ్డి,డీఎస్పీ రాంమో హన్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ సభ



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

జమాతే ఇస్లామీయ హింద్ శాఖ తరపున సదాశివపేటలోని ఎస్ఏ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఈద్ మిలాప్ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసి చైర్మెన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జమాతే ఇస్లామిక్ రాష్ట్ర అధ్యక్షులు ఖలెద్ ముబాషీర్, సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఈద్ మిలాప్ కార్యక్రమం, కేవలం పండుగ వేడుక మాత్రమే కాదు, ఇది ఒక సామాజిక సంఘర్షణకు ప్రత్యామ్నాయంగా ఒక తరానికి ఇచ్చే పిలుపని తెలిపారు. ఈద్ అనేది త్యాగం, స్వచ్ఛత, భక్తి, సహానుభూతి ఉత్సవమన్నారు. కానీ ఇది కేవలం వారి ఆనందం మాత్రమే కాదు ఇది సమాజానికి సంకేతం, సహవాసానికి చిహ్నమన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వక హుస్సేన్ జమాతే ఇస్లామీ హూమ్ అధ్యక్షులు , అక్బర్ హుస్సేన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు , సుజావుద్దీన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు, మాజీ చైర్పర్సన్ సత్యనారాయణ , పట్నం సుభాష్ , జంగం మహేష్ పంతులు , గిరి ప్రసాద్ పాస్టర్ , తో పాటు మాజీ కౌన్సిలర్లు రాజకీయ నాయకులు సంఘ సేవకులు తోపాటు అనేకమంది పాల్గొన్నారు.

రైళ్లలో మహిళలకు భద్రత కరువు





-రైళ్లలో మహిళలపై పెరిగిపోతున్న లైంగిక దాడులు
-ఎస్ పీఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ జయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేరీ
నవతెలంగాణ-పటాన్‌చెరు

రైళ్లలో మహిళలకు భద్రత కరువైందని అందుకు ఈ మధ్య వరుసగా జరుగుతున్న ఆకృత్యాలే నిదర్శనమని ఎస్ పీఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కో-కన్వీనర్ జయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మేరీలు అన్నారు. రక్కేల్-సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ రైలులో అర్థరాత్రి వాష్ రూమ్‌కు వెళ్లిన ఆటిజం కలిగిన(వికలాంగురాలు) బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పటాన్ చెరు పట్టణంలో వారు మాట్లాడుతూ.. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. మార్చి నెలలో మేడ్చల్ కు వెళ్లే ఎంఎం టిఎస్ రైలులో బాలికపై అత్యాచార యత్నం ఘటన మరువకముందే మళ్ళీ ఆటిజం కలిగిన వికలాంగురాలిపై లైంగిక దాడి జరగడం దారుణమన్నారు. రైల్వే భద్రత వైపల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. రైళ్లలో పోలీస్ భద్రత పెంచి, మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆటిజం కలిగిన బాలికపై లైంగిక దాడి చేసిన నిందితునిపై 2016 ఆర్‌పిడి చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాలికకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్, మెదక్‌డెస్క్

రక్కేల్ -సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో అర్థరాత్రి వాష్ రూమ్‌కు వెళ్లిన ఆటిజం కలిగిన(వికలాంగురాలు) బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ఎస్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షులు యం.బస్వరాజు పాటిల్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. మార్చి నెలలో మేడ్చల్ కు వెళ్లే ఎంఎంటిఎస్ రైలులో బాలికపై అత్యాచార యత్నం ఘటన మరువకముందే మళ్ళీ ఆటిజం కలిగిన వికలాంగురాలిపై లైంగిక దాడి జరిగినదని తెలిపారు. రైలులలో మహిళలకు భద్రత లేదనే దానికి ఈ మధ్యలో జరిగిన ఘటనలే నిదర్శనం. రైల్వే భద్రత వైపల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నయన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందన్నారు. రైల్లో పోలీస్ భద్రత పెంచాలని, మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆటిజం కలిగిన బాలికపై లైంగిక దాడి చేసిన నిందితునిపై 2016 ఆర్పిడి చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాలికకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన ఉద్యోగులు



నవతెలంగాణ- మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపాలిటీలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పన్నుల వసూళ్లలో అనుకున్న లక్ష్యాన్ని 82.17 శాతం సాధించినందుకు సీడీ ఎంఏ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తమ ప్రశంసా అవార్డును కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు వార్డు ఆఫీసర్లు కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎ.రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు, మన్నే భాస్కర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

పసి పిల్లలకు నెలసరి సూదులు తప్పనిసరి



నవతెలంగాణ-నిజాంపేట

పసిపిల్లలకు నెలసరి సూదులు తప్పనిసరి వేయించాలని ఏఎన్ఎం రేణుక అన్నారు. మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఏఎన్ఎం రేణుక ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, పసిపిలలకు నెలసరి సూదులు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల నెల గర్భిణీ స్త్రీలకు పసిపిల్లకు సూదులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పసి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ జ్యోతి, సిస్టర్ గౌరీలు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ వరం



నవతెలంగాణ-మనోహరాబాద్

కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు పొంది అధికంగా ఖర్చులు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేద సీఎంఆర్ఎఫ్ నుంచి లబ్ధి పొందాలని మండల తాజా మాజీ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కొండాపూర్ గ్రామానికి చెందిన నూకల రాము యాదవ్, మల్లేష్ యాదవ్‌లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ నుంచి నుంచి మంజూరైన రూ.83 వేల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్బందులు పడేవారు వెంటనే సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాము యాదవ్, సత్యనారాయణ గౌడ్, సురేష్‌లు పాల్గొన్నారు.

పేదలకు అండగా నిలిచేదే సీఎంఆర్ఎఫ్ చెక్కులు



నవతెలంగాణ-శివ్వంపేట

ఆపదలో ఉండే పేదింటి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు ఎంతో అండగా నిలుస్తున్నాయని, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన మన్నె బిక్షపతికి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.47,500ల సీఎం రిలీఫ్ పండ్ చెక్కును శనివారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు అందించి ఆదుకుంటుందన్నారు. చెక్కుల మంజూరుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, బిజిలీపురం సత్తయ్య, అల్లీపూర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్లలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మండలంలోని పిల్లుట్ల, కొత్తపేట గ్రాగ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి, చింత స్వామి, మాజీ గ్రామకమిటీ అధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, ఆలయ కమిటీ చైర్మెన్ పిల్లి శివకుమార్, జనుముల గణేష్‌లు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ముంద్రాతి లచ్చయ్యకు, కొత్తపేట గ్రామానికి చెందిన ఆశమొల్ల అశోక్‌లకు మంజూరైన రూ.45 వేల విలువ చేసే చెక్కులను వారు అందజేశారు.

తాటి ముంజల పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణానికి చెందిన ప్రజా సేవకుడు అయిత పరజ్యోతి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాటి ముంజలు విక్రయ దారుని వద్ద కొనుగోలు చేసి అక్కడ ఉన్న ప్రజలకు పంపిణీ చేశారు. తాటి ముంజలు తినడం వల్ల ఆరోగ్యంతో పాటు చల్లదనం లభిస్తుందని, ఒంట్లో వేడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని, ప్రకృతి పరంగా ఇచ్చే పండ్లను మనము తినాలని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్, జింక్ కార్నర్ ఏర్పాటు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యారోగ్య అధికారి డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్, జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేశారు. ఎండా కాలాన్ని దృష్టిలో ఆస్పత్రికి వచ్చే పేషెంట్ల సౌకరార్థ్యం ఓఆర్ఎస్, జింక్ కార్నర్‌ను ఇక్కడి వైద్యులు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రేఖ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు తీవ్రతరం అవుతుండడం వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు సబ్ సెంటర్లలో కూడా ఓఆర్ఎస్, జింక్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంతో పాటు ఉపాధి పనులు నిర్వహిస్తున్న ప్రాంతంలో ఉపాధి హామి కూలీలకు కూడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చామని తెలిపారు. ఓఆర్ఎస్, జింక్ కలిపిన నీటిని సేవించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరు ఓఆర్ఎస్ తీసుకోవాలని డాక్టర్ రేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణా గౌడ్, హెచ్ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ ఉమా రాణి, పీహెచ్ఎన్ రేణుక, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం'కు మంచి స్పందన



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం మండలంలోని ఔత్సాహికుల నుంచి మంచి స్పందన లభిస్తోందని, స్థానిక ఎంపీడీఓ ఏ.ఆనంద్ తెలిపారు. ఈ పథకానికి అర్హులు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రభుత్వం యువత స్వయం ఉపాధి కోసం అందిస్తున్న అవకాశాన్ని అందుకోవడం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. శుక్రవారం సాయంత్రం వరకు రాజీవ్ యువ వికాసం కోసం మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో ఎస్సీ కార్పొరేషన్‌లో 55, ఎస్టీ కార్పొరేషన్‌లో 6, ఈబీసీ 2, మైనారిటీ 10 దరఖాస్తులు రాగా అత్యధికంగా బీసీ కార్పొరేషన్ కోసం 84 అర్జీలు వచ్చాయని తెలిపారు. పథకం కోసం దరఖాస్తు చేయడానికి చివరి ఈ నెల 14 తేదీ వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఏ.ఆనంద్ కోరారు.

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-మెదక్ డెస్క్ : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాలయ్య వాళ్ల పోచయ్య (32) నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికి నీళ్లు పట్టడానికి వెళ్ళాడు. అయితే గోడలకు నీళ్లు పడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న కరెంటు వైర్ తగిలి కింద పడిపోయాడు. దీంతో స్పృహ తప్పిన పోచయ్యను చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారణ చేసినట్లు తెలిపారు. మృతుని భార్య చంద్రకళ పిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు






















నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్క ర్ యువజన సంఘం అధ్యక్షులు శేషు, బాబు జగ్జీవన్ విగ్రహానికి శనివారం ఘనంగా పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శేషు మాట్లాడుతూ దేశంలో హరిత విప్లవం విజయ వంతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన చూపిన సం స్కరణలు మార్గాలను గుర్తు చేసుకుంటూ జగ్జీవన్‌రావమ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చింత స్వప్న రవి, మాజీ సర్పంచ్, సుప్రజా భాస్కర్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మదర, ఉన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్‌లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ సంఘం పసుల నర్సింగ్ రావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీ వన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తూప్రాన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.శివానందం, మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్, తాజా మాజీ కౌన్సిలర్ లు మామిడి వెంకటేష్, బైరం సత్య లింగం, అంబేద్కర్ సంఘం నాయకులు సామల అశోక్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ శనివారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్షులు మనోహర్ రావు, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు వరాల నర్సింలు, పాండు, సురేందర్, దేశ పతి కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో శనివారం రోజున డాక్టర్, బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి ఉత్సవాలను దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్, మాల మహానాడు కార్యదర్శి టంకరి లక్ష్మణ్, ఎరుకల సంఘం మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్, కొతాడి నర్సింలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మండలంలోని పోరాట వీరుడు, స్వతంత్ర సమరయోధుడు పేదల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన భారత మాజీ ఉప ప్రధాని దివంగత నేత జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హవేలీ ఘనపూర్ మండలంలోని కూచన్ పల్లి, సర్దన, బూరుగుపల్లి గ్రామాలలో గ్రామ నాయకులు, యువకులు శనివారం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, దుర్గారి రమేష్, మద్దెల సుధాకర్, మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్, ఎస్ఎంసి మాజీ చైర్మన్ రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ బయన్న, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకుడు ఆదిల్ పాషా, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

స్వతంత్ర్య భారత దేశ తొలి ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఏ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మ్యాతరి సిద్దిరాములు, చీగులపల్లి ప్రభాకర్, రోమాల రాజు, మాజీ వార్డు సభ్యుడు జోగు జీవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బాబా గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి పాల్గొనగా శేరిపల్లి లో తాళ్ళ పెద్ద కృష్ణా గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్, లక్ష్మి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణం లో నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి జగ్జీవన్ రావమ్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

స్వతంత్ర సమరయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలలోని ప్రధాన కూడళ్ల వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని గౌతోజి గూడ గ్రామంలో స్వతంత్ర సమరయోధులు భారత దేశం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, తాజా మాజీ ఉప సర్పంచ్ పంచమి రేణు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషిచేసిన సంఘా సంస్కరణ సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు స్వామి, మాజీ అధ్యక్షుడు ఆనంద్, నాయకులు నర్సింలు, కృష్ణ, నగేష్, శంకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-నర్సాపూర్

కార్యకర్తలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు ఎన్నడూ మరువలేనని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఆదుకుంటానని ఎమ్మెల్యే సునీత రెడ్డి కార్యకర్తలకు భరోసాను కల్పించారు. శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సునీత రెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సునీత రెడ్డి శివ్వంపేట మండల పరిధిలోని సహకార ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడనుంచి కార్యకర్తల భారీ బైక్ ర్యాలీ మధ్య సునీత రెడ్డి నర్సాపూర్ చేరుకున్నారు. నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు, ఎమ్మెల్యే సునీత రెడ్డికి క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి సునీతా రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు తెచ్చిన భారీ కేకును ఎమ్మెల్యే సునీత రెడ్డి కార్యకర్తల మధ్య, ఆమె అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే తనకు బలం అని జీవితాంతం తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం పనిచేస్తానన్నారు. అనంతరం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సునీత రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి సునీత రెడ్డి ని శాలువాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ ఉమన్న గారి దేవేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయుముద్దీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

తనపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఎన్నికలలో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కావలసిన సేవలనందిస్తూ, నిత్యం ప్రజలలో ఉండే నాయకురాలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పండ్లు, పంపిణీ చేసిన అనంతరం బర్త్ డే కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. తమ నాయకులు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గౌరై వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ- మెదక్ డెస్క్

నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం కొల్చారం మండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు యాబన్న రవితేజ రెడ్డి ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మురళి గౌడ్, మల్లేశం, ఆదాము, ఎల్లేశం తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వంచ భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఒకసారి మంత్రిగా పనిచేసే నియోజకవర్గం అభివృద్ధి చేశారని కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆమె సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. సునితమ్మకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడిగ నరసింహులు, జగ్గా అశోక్ గౌడ్, సల్ల మహేష్, మల్లేష్ నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం









నవతెలంగాణ-శివ్వంపేట

పేదలందరికి కడుపు నిండా అన్నం పెట్టడానికే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని శివ్వంపేట పీఏసీఎస్ చైర్మెన్ చింతల వెంకట్రాంరెడ్డి అన్నారు. మండలంలోని దంతాన్ పల్లి, కొంతాన్ పల్లి, గుండ్లపల్లి గ్రామాలలో రేషన్ షాపులలో శనివారం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్త, ఎల్కంటి వినోద్ కుమార్, తాటి కిష్టయ్య, బుగ్గారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, షఫీ యొద్దిన్, లక్ష్మారెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని మండల పరిధిలోని జప్తి శివునూరులోని పౌర సరఫరాల దుకాణంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రాందాస్, ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ ఉప సర్పంచ్ రుక్మద్దీన్, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందూ యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

పేద ప్రజలు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నం తినాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో సన్న బియ్యం శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోష్టికాహారాన్ని అందించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల ఓబీసీ సెల్ కార్యదర్శి మహేష్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్, దాడిగా నరేష్, సతీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- మెదక్ డెస్క్

దేశంలో మొట్టమొదట సారిగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం చారిత్రాత్మకమని కొల్చారం మండలం రంగంపేట సహకార సంఘం డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఎనగండ్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో గురువుది కీలక పాత్ర



నవతెలంగాణ- మెదక్ డెస్క్ : జీవితంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసిన ప్రతి వ్యక్తికి విరమణ తప్పదని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. తూప్రాన్ మండల పరిధిలోని పడాలిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన వాడే భూపతి రెడ్డి పదవి విరమణ వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కావున ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించి సమాజంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కంటే మొదటి గురువు అని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తూప్రాన్, శివ్వంపేట, మనోహరాబాద్ ఎంఈఓలు పర్వతి సత్యనారాయణ, ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాల రమేష్‌పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్ : రైలులో వికలాంగురాలైన బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎన్‌పిఆర్‌డి మెదక్ జిల్లా కార్యదర్శి కె యశోద, వర్కింగ్ ప్రెసిడెంట్ వై దుర్గ, మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ కె కవిత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చంద్రమ్మలు డిమాండ్ చేశారు. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపో తున్నా యన్నారు. మార్చి నెలలో మేడ్చల్‌కు వెళ్లే ఎం టి ఎస్ రైలులో బాలికపై అత్యాచార యత్నం ఘటన మరువక ముందే మళ్లీ వికలాంగురాలిపై లైంగిక దాడి జరగడం దారుణమన్నారు. రెళ్లలో మహిళలకు భద్రత లేదనే దానికి ఈ మధ్యలో జరిగిన ఘటనలే నిదర్శన మన్నారు. రైల్వే భద్రత వైఫల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. మహిళలకు రక్షణ కల్పించడం లో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైళ్లలో పోలీస్ భద్రత పెంచాలని, మహిళలకు రక్షణ కల్పించేం దుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. బాలికకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

పేదల సంక్షేమమేకాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. గజ్వేల్ మండల పరిధిలోని శ్రీగిరిపల్లిలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాహసోపేత నిర్ణయాలు సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యపడుతుందన్నారు. ముఖ్యంగా రెండు లక్షల పంట రుణమాఫీ, రూ. 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, యువతకు ఉపాధి కల్పన, 6 గ్యారంటీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలయ్యాయన్నారు. అంతేకాకుండా రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ,రూ. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా తదితర పథకాలతో ప్రజా పాలనకొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు కుమార్, చిమ్మిరెడ్డి, నక్క రాములు గౌడ్,గణేష్, కరుణాకర్, మహేష్, నర్సింలు, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం భవనంలో అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షులు వేల్పుల జాన్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే మహనీయుల జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా తలారి నర్స య్య, కార్యదర్శిగా బందెల రాజమౌళి, కో కన్వీనర్ గా వేల్పుల జయ్ శంకర్, కోశాధికారి గా ర్యాగటి బాబు, ప్రచార కార్య దర్శి గా మంద మల్లేశం, కార్య వర్గ సభ్యులుగా, కొంకటి చంద్రయ్య, పొన్నాల చంద్రమౌళి, వేల్పుల మహేష్, కేడెం రాజు, వేల్పుల శ్రీకాంత్, పొన్నాల అజయ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ, జరగబోయే అంబేద్కర్ జయంతిని దిగ్విజయంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథులుగా, మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, అంబ ద్కర్ సంఘం సీనియర్ నాయకులు ఎత్తి పద్మయ్య, మాజీ సర్పంచ్, మంద రాజయ్య, బందెల బాలకి షన్, మాజీ వార్డు సభ్యులు, ర్యాగటి బాబు, వేల్పుల వెంకట స్వామి, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మంద రవీందర్, పొన్నాల చంద్ర మౌళి, మరాఠి శ్రీనివాస్, చుక్క ఎల్లయ్య వేల్పుల శ్రీకాంత్, వేల్పుల మహేష్, పొన్నాల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ చంద్రుడు ఆదర్శనీయుడు



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. 'హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం.. కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. శ్రీరాముడు కష్టాల్లో మనోనిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు' అని అలా శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతీ ఒక్కరు ముందుకు నడవాలన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని, ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

పిల్లల మానసిక ఎదుగుదల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

పిల్లల మానసిక ఎదుగుదల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని రిలయన్స్ ఫౌండేషన్ దుబ్బాక బ్లాక్ కోఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. దౌల్తాబాద్ నాలుగో అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పిల్లల ఎదుగుదల గురించి తల్లిదండ్రు లకు పలు సలహాలు సూచనలు చేశారు. ఆరు ఏండ్ల లోపు పిల్లలకు మెదడు అభివృద్ధి జరుగుతుందని.. ఈ వయసులో పిల్లలు ఇష్టపడి నేర్చుకునే విధంగా అంగన్వాడీలో ఆటపాటలు నేర్పించాలన్నారు. పిల్లలకు సెల్‌ఫోన్ దూరంగా ఉంచాలని.. శారీరకంగా దృఢంగా ఉండడానికి ఆటలాడించాల న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ప్రతిభ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం



నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం అని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దేవునూరి పోచయ్య అన్నారు.మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కనికి ఎల్లయ్యకు మంజూరైన రూ. 18 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో పార్టీ నాయకులతో కలిసి చెక్కును అందజేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్లడానికి శ్రీనివాస్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్,రమేష్, బైతి స్వామి, ఏండి ఫరీద్, రాములు, రాజు, బాలరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ పథకాలు దేశానికి ఆదర్శం



నవతెలంగాణ-గజ్వేల్

ఇందిరమ్మ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి అన్నారు. గజ్వేల్ మున్సిపాల్టీలోని 11వ వార్డులో సన్న బియ్యం కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం ఆశయాలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నారన్నారు. సన్న బియ్యం పంపిణీకి గతంలో ఏ ప్రభుత్వం కూడా సాహసం చేయ లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు చందనా రవీందర్, నాయకులు ఉప్పల ప్రవీణ్, ఆంజనే యులు గౌడు, సమీర్, ఇర్షత్, నాయిని తిరుపతి, నరసింహ దాస్, ఫారుక్ జానీ, రాజు గౌడ్, మహేశ్వర్, మీర్జా జమీల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతీ ఒక్కరీ బాధ్యత



నవతెలంగాణ-మర్కుక్

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మర్కుక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లి, నర్సన్నపేట, వరదరాజపూర్, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జై భీమ్ జై బాపు..జై భీమ్..జై సంవిదాన్ ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మొండి బాగ్య బిక్షపతి, తిరుపతి రెడ్డి, చీకోటి రవి, సింగం వెంకటేష్, కృష్ణ, వెంకటేష్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని తిరుమలాపూర్ ఇద్దకె లబ్దిదారులకు తాజా మాజా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాదవరెడ్డిలు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆదేశాలతో గ్రామానికి చెందిన నీరుడు విష్ణుకు రూ.26,500, ఉపర్పల్లి కార్తిక్‌కు రూ.10,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, గడ్డమీద సత్తయ్య,మాజీ ఉప సర్పంచ్ రాజనర్సు, దౌల్తాబాద్ మండల వికలాంగుల అధ్యక్షులు శివంది నర్సింహులు, భూపాల్ రెడ్డి, భాస్కర్ గడ్డమీది కుమార్, పడాల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

లద్నూర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోకల రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతా రాముల కళ్యాణం

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులోని ఎత్తైన కొండ పై వెలసిన శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం నేడు మధ్యాహ్నం ఒంటిగంట కు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, నిర్వాహకులు వెల్లడించారు. కళ్యాణ మహోత్సవానికి వివిధ పార్టీల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చుట్టు ప్రక్కలా వారితో పాటు మండల పరిధిలోని భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మంత్రి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో చిన్నకోడూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీలతకు కాంగ్రెస్ నాయకులు నాయిని నర్సింహారెడ్డి, మీసం నాగరాజ్ యాదవ్‌లు సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పేదల పార్టీ అని, పేదల ఆరోగ్యం విషయంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి నర్సయ్య, లింగంపల్లి నాగరాజ్, మందపల్లి సంపత్, చాంద్ పాషా, కురటి రాజయ్య ప్రశాంత్ రెడ్డి, కనకయ్య లు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట

డా. బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహా లకు పూలమాలలు వేసి నివాళర్పించారు. అత్యున్నత పదవులను నిర్వర్తించి.. ఆ పదవులకే వన్నె తెచ్చారని కొనియాడారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అదేవిధంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, డీఎస్సీడీఓ యం.హమీద్, డీడబ్ల్యుఓ లక్ష్మీకాంత్ రెడ్డి, తహసిల్దార్ సలీంలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు బీజేఆర్ చౌరస్తాలో జగ్జీవన్ రాం విగ్రహానికి నివాళ్లర్పించారు. పురపాలక సంఘం కార్యా లయంలో ఉద్యోగులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం.. రెండో వార్డులోకౌన్సిలర్ నాయిని చంద్రం ఆధ్వర్యంలో రామసేన యూత్‌సభ్యులు, ఇతర ప్రజాసంఘాల నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

జిల్లా కోర్టులో..

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను జిల్లా కోర్టులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల జనార్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తాటికొండ రమేష్ లు మాట్లాడుతూ.. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా జగ్జీవన్ రాం దేశ ప్రజలకు సేవలు అందించారన్నారు. దాదాపు 50 ఏండ్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, మామిండ్ల రాము, బైరి ప్రవీణ్ కుమార్, చల్ల మల్లేశం, కేవీ చారి, రామగల్లా శ్రీనివాస్, నాగపూజ, న్యాయవాదులు రవి, అశోక్, పీపీ ఆత్మారాములు పాల్గొన్నారు. పై కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, ప్రధాన కార్యదర్శి మ్యాడ శ్రీధర్, వడ్లకొండ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఖాత యాదగిరి, లింగారెడ్డి, ఉండ్రాళ్ల రాజేశం, నాగరాజు, రాములు, గణేష్, వెంకటేశం, రవీందర్, యాదగిరి, బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేఆర్ చౌరస్తాలో నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవ సభలో వారు వివిధ సంఘాల నాయకులతో, ప్రతినిధులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.లింగమూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది కులాలకు అతీతంగా జరుకునే పండుగన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిష్ఠించి దేశానికి ఎంతో గొప్ప సేవ చేయడమే కాకుండా, తన జాతి ప్రజల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ నాగరాజమ్మ, ఎస్సీ అభివృద్ధి శాఖ జిల్లా అధికారి హమీద్, దళిత సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీజేఆర్ చౌరస్తా వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో, స్వాతంత్రం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తిమంతమైన సేవలు అందించారని కొనియాడారు. కేంద్రంలో 30 ఏండ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వర్తించి పదవులకు వన్నెతెచ్చాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, వీరారెడ్డి, తోడుపు నూరి వెంకటేశం, అన్నసారం సురేష్, వర ప్రసాద్, బొడ్డు సునీల్, కెమ్మసారం సంతోష్, వేణు, కసన గట్టు సంతోష్, కిష్ట, ఎయిర్టెల్ వెంకట్, అభి, కనకరాజ్, శివకుమార్, కనకరాజు, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యున్నత పదవులు అలంకరించి పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు. కుల వివక్షత, అంటరానితనం, హరిత విప్లవం, ఆర్థిక వెనుకబాటుతనం తదితర అంశాలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. నాలుగు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన ఆయన ఉప ప్రధానిగా కూడా దేశ సంక్షేమం, పేద వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆత్మ కమిటీ చైర్మెన్ మల్లారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, ఆంజనేయులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎఫ్డిసి మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజమౌళి, బీజేపీ పట్టణ అధ్యక్షులు మనోహర యాదవ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం శ్రీనివాస్ ఆధ్వర్యంలోనూ ఘనంగా నిర్వహించారు.

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య బాబు.. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు.మున్సిపల్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ చారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో

పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో పూలవాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ.. భారతదేశ మొట్ట మొదటి ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని తెలిపారు. జగ్జీవన్ రావుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, నరేష్, నర్సింలు, శ్రీనివాస్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామంలో కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి.. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొలుపుల రాజేష్, గంధమాల కనుకయ్య, కొలుపుల పరశురాములు, ఖాళీ దుర్గాప్రసాద్, కొల్పుల ఐలయ్య సింగపాక బాల్ రత్నం, జక్కుల ఎల్లయ్య, ముకుంద రెడ్డి, రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నర్మెట గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్‌లతో కలిసి మాట్లాడారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడని చెప్పారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, మోతె కాని కనకయ్య, గాండ్ల రమేశ్,బాగు శ్రీకాంత్ యాదవ్,మాజీ సర్పంచులు, తిప్పని రమేష్, చేర్యాల బాలయ్య, మండల నాయకులు ముస్త్యాల యాదగిరి, రాజశేశం, విక్రమ్ రెడ్డి, బంగారు నర్సింహులు,గట్టు కిరణ్,శేఖర్ రెడ్డి,రజినీకాంత్,ఘనపూర్ భాను తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడు సమతవాది అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ ఈ దేశానికి ఎన్నో సేవలు చేశారని చెప్పారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎంఎస్పీ మండలాధ్యక్షులు దేవులపల్లి బాలరాజు, సీనియర్ నాయకులు దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి నర్సింగరావు ,పెర్మని యాదయ్య, పాపి గారి నరేశ్, దేవులపల్లి హరిబాబు, దేవులపల్లి బిక్షపతి, ఆరెపల్లి రాజయ్య కనకయ్య, పల్నాటి రాజు, దేవులపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దాం



నవతెలంగాణ-దుబ్బాక

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన మహానేత అని గుర్తు చేశారు.వారి వెంట బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు చెక్కపల్లి రాజమల్లు,ఉపాధ్యక్షులు దొమ్మాట జోగయ్య, ఇస్తారిగల్ల యాదగిరి, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షులు జీడిపల్లి రవి పలువురు బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం అని మహనీయుల జయంతి ఉత్సవాలు కమిటీ చైర్మన్ జాలని యాదగిరి అన్నారు. మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చాట్లపల్లి సత్యం, చాట్లపల్లి కృష్ణతో కలిసి జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. భారత తొలి ఉపప్రధాని, సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు.. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా, తోట గంగాధర్, గ్యారా మల్లేశం ,రాంబాబు, శివ, బాను,విజయ్ కుమార్ తదితరులున్నారు.

నవతెలంగాణ-మద్దూరు : బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల్లో మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ సుందరగిరి భాస్కర్, ఆధ్వర్యంలో నిర్వహించారు అదేవిధంగా లద్నూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, జీడి కంటి సుదర్శన్, రామడుగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు : మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన ములుగు ప్రధాన కూడలి అంబేద్కర్ స్టార్చ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ములుగు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బుడిగే మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, జడ్పి మాజీ కో ఆప్షన్‌సభ్యుడు సయ్యద్ సలీం, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సుతారి మహంకాళి, ఆయా పార్టీల నాయకులు నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి,శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్ తదితరులున్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి : మండలంలోని రాంసాగర్ గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ.. వెనకబడిన కులాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త గా గుర్తింపు పొందాడని కొనియాడారు. దేశంలో సుదీర్ఘకాలం చట్టసభల్లో కొనసాగి, భారత ఉప ప్రధానిగా దేశ ప్రజలకు సేవలందించిన మహనీయుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాడూరి భరత్ కుమార్. తాడూరి ప్రవీణ్, తాడూరి జస్వంత్, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి : అక్బర్‌పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ వంజరి శ్రీనివాస్, ప్రభాకర్, భూపాల్‌లు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశాడని కొనియడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మమత, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆశ, వర్కర్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్ : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రంలో అట్టడుగు దళిత వర్గం నుంచి వచ్చి.. నిబద్ధతతో దేశ ఉన్నత పదవి అధిరోహించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి, గ్రామాధ్యక్షులు తుడుం స్వామి, నాయకులు ప్రశాంత్, ఎల్లయ్య, ప్రకాష్, చంద్రం, నర్సింగరావు,యాదగిరి,నర్సింలు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : ఎంపీడీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంపీడీవో వెంకటేశ్వర్లు పూలమాల వేశారు. అలాగే కొండపాక లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పలువురు అధికారులు, నాయకులు పూలమాలలు జయంతి వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగారావు పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్, కనక రాములు రెడ్డమైన రవీందర్, రేపాక స్వామి ఉద్యోగ సంఘ నాయకులు రామచంద్రం , కొమ్ము యాదయ్య, ఏర్పుల రామకృష్ణయ్య, కోరబోయిన కనకయ్య తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట : మండలంలోని తుక్కాపూర్‌లో జగ్జీవన్ విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుప్రాయంలోనే ఎమ్మెల్యేగా ఎన్నికై, బీహార్ రాష్ట్ర మంత్రిగా పనిచేసి సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన జగ్జీవన్ రామ్.. దళిత, పీడిత, అణ గారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశాడన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, వేల్పుల స్వామి, బోధనం కనకయ్య, కంది రాంరెడ్డి, సుతారి రమేష్, మంగ నర్సింలు, అరుణ్ కుమార్, అనిల్, బైరా గౌడ్, మంగ యాదగిరి, పరమేశ్వర్ రెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్వర్యంలో....

మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్క స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దేవునూరీ పోచయ్య, కొంగరి నర్సింలు, లింగాల కృష్ణ, వెంకటి, బర్రింకల స్వామి, చిక్కుడు స్వామి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లంఘాల సాయికుమార్, అల్వాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శి అనూష, మహిళ సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనలేదని నిరసన..

నవతెలంగాణ-సిద్దిపేట

బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు, స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు పాల్గొనలేదని వివిధ దళిత సంఘాలకు చెందిన నాయకులు కొంతసేపు బీజేఆర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.
























తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



నవతెలంగాణ-రాయపోల్ : తాళం వేసి ఉన్న ఇంట్లో దుండగలు తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథన ప్రకారం మండలంలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన మత్తుగల్ల నర్సింలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటారు. ప్రతిరోజులాగే శనివారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. అది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువా తాళాలు పగుల గొట్టి రూ.50 వేలు నగదు ఎత్తుకెళ్లారు. ఇటీవల వ్యవసాయ పంటలు అమ్మిన డబ్బులు వస్తే బీరువాలో దాచిపెట్టారు. ఆ డబ్బులు ఎత్తుకెళ్లడం జరిగిందన్నారు. ఇదిలాఉండగా అదే సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి గ్రామంలో అక్కడి నుంచి మూగవానిగా నటిస్తూ వెళ్తూ స్థానికులకు కనిపించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుడు నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించి దర్యాప్తు చేస్తామని రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు.

నవతెలంగాణ

5

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 06 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

వ్యవసాయ ఆధారిత భూములపై రాష్ట్ర ప్రభుత్వం కన్ను

-ఇప్పటికే రైతులకు రెవెన్యూ అధికారుల నుంచి నోటీసులు జారి

నవతెలంగాణ-గుమ్మడిదల : మండలంలోని వ్యవసాయ ఆధారిత భూములపై రాష్ట్ర ప్రభుత్వం కన్ను పడిందని రైతులు వాపోతున్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన సర్వే నంబర్ 109లో 152:23 ఎకరాలు,గుమ్మడిదలతో పాటు అనంతారం సర్వే నంబర్ 173, 174 నల్లవల్లి 142 ప్రభుత్వ భూములను వ్యవసాయధారిత భూమిని ప్రభుత్వం టీఎస్ఐ పాస్‌కు కేటాయించిందని సమాచారం. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..వ్యవసాయ ఆధారిత ప్రాంతం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందారు. దీని ఫలితంగా జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గతంలో ఎయిర్ ఫోర్స్ అకాడమీలో సుమారు వేల ఎకరాల భూములను కోల్పోయామన్నారు. ఉన్న ప్రభుత్వ భూములు అన్ని ప్రభుత్వం తీసుకొని తీసుకుంటే గ్రామాల్లో చిన్నపాటి రైతు కుటుంబాలు ఎలా జీవించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలేమో ప్రభుత్వ భూములు మూడు ఎకరాలు ఇస్తామని మోసం చేశాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వస్తే ఇప్పుడు గత ప్రభుత్వ బాటలోనే పేద రైతుల పొట్ట కొట్టే పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు కోరారు.

సీతారాముల చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్ధిపేట

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో సీతారాముల కళ్యాణం చిత్రాన్ని ప్రముఖ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జిలేఖరుస్తుం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ భేటీ

హాజరైన ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్యనేతలతో సిద్దిపేట జిల్లా మండల పరిధిలోని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభ నేపథ్యంలో జన సమీకరణ భారీగా చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల బీఆర్ఎస్ నేతలతో నిర్వహించిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, సిహెచ్ లక్ష్మారెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి,పార్టీ నేతలు డా.ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు... కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్.మాజీ మంత్రి ఎమ్మెల్యే జి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రామావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయ సింహా రెడ్డి, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు... తదితరులు పాల్గొన్నారు

పెన్షన్ సవరణలను ఉపసంహరించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

పౌర సేవల నిబంధనల సవరణల చట్టం పేరిట కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ నిబంధనల్లో మార్పు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక బిల్లులో భాగంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ పౌర సేవల నిబంధనల సవరణ బిల్లు ప్రవేశ పెట్టిందన్నారు. ఈ సవరణ పాత పెన్షన్ (ఓపిఎస్)లో కొనసాగుతున్న పెన్షనర్ల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) ను రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ (ఓపిఎస్) అమలు చేయాలని ఒక వైపు దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఉద్యమిస్తున్న తరుణంలో, సీపీఎస్ స్థానంలో ఏ భద్రత లేని ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్) ప్రవేశపెట్టి గందరగోళానికి గురి చేస్తుందన్నారు. ఇప్పుడు మరో వైపు పాత పెన్షన్ పొందే వారికి కూడా అన్యాయం చేస్తూ అందులో సవరణలు చేస్తుందన్నారు. ఈ సవరణల ద్వారా పెన్షన్ దారులకు వేతన సవరణలు ఉండవని, పెరిగే ద్రవ్యోల్బణాన్ని తట్టుకొని నిలబడే ఆర్థిక శక్తిని కోల్పోతారని, పెన్షనర్ల ఆర్థిక భద్రతకు ఇది భంగకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల పేరిట పెన్షనర్లను దొంగదెబ్బ తీసిందని మండిపడ్డారు. పౌర సేవల నిబంధనల సవరణల బిల్లును వెంటనే రద్దు చేసి, దేశంలోని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)ను కొనసాగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


మధ్యానికి బానిసైన వ్యక్తి ఉరి వేసుకుకొని ఆత్మహత్య



నవతెలంగాణ-తొగుట

మధ్యానికి బానిసైన వ్యక్తి ఉరి వేసుకుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం ఎస్ఐ రవి కాంత్ రావు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన మ్యాకల స్వామి (35) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజుల నుండి మద్యానికి బానిస అయ్యాడు. ప్రతి రోజు మద్యం తాగి వస్తున్నాడు. రోజూలాగే శనివారం మద్యం తాగి ఇంటికి వచ్చాడు. ఎవరు లేని సమయంలో ఇంటి వెనుకాల ఉన్న రేకుల ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

పెన్షనర్ల హక్కులకు భంగం కలిగేలా సవరణ బిల్లు



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనలు అని కొత్త పెన్షన్ సవరణ బిల్లును తీసుకరావడం ప్రస్తుత పెన్షనర్ల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. దీని ఫలితంగా భవిష్యత్తులో పాత పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులను రెండుగా విభజించి, పెన్షన్ నిర్ణయించు విధానం మంచిది కాదన్నారు. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలి

- రెండు నెలలైనా అందని వేతనాలు
- పని ప్రదేశాల్లో కానరాని సౌకర్యాలు
- ఉపాధి హామీ చట్టంలో మార్పులతో పనులకు కూలీలను దూరం చేస్తున్న ప్రభుత్వాలు
- వృకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తెచ్చి వ్యవసాయ కూలీలను పనులకు దూరం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టే విధంగా వ్యవసాయ కార్మికులు ఐక్యమై ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో కోరారు. మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శనివారం పనులు చేస్తున్న కూలీలను పని ప్రదేశంలోకి వెళ్లి వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెదరుగుతున్న తరుణంలో కూలీలకు పని దొరకడం లేదనే ఉద్దేశంతో 20 సంవత్సరాల క్రితం వామపక్షాల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం సదుద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లో కూలీలకు కూలీ డబ్బులు చెల్లించాలని, పనిముట్లు, పని ప్రదేశంలో మంచినీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, కూలీల పిల్లలను ఆడించేందుకు ఆయా సౌకర్యాలు, గడ్డపార సానా పెట్టడానికి చార్జీలు, ఏ రోజు ఎంత పని చేశారు, ఎన్ని డబ్బులు వచ్చాయని తెలిపే పే స్లిప్పులు, ఎండాకాలంలో పని చేసినందుకు సమ్మర్ అలవెన్సెస్ తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందించేదన్నారు. ప్రస్తుతం ఇందులో ఏ ఒక్క దాన్ని అమలు చేయకుండా చేసిన పనులు సకాలంలో ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. రెండు పూటలా కూలీలను ఫోటో తీసే సిస్టం తెచ్చి కూలీలను తమంతట తామే పనిలోకి రాకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో జాబు కార్డు ఉన్న వారందరికీ పూర్తిస్థాయిలో పనులు కల్పించడం లేదని, ప్రస్తుతం రెండు నెలలైనా చేసిన పనులకు కూలీలకు కూలీ డబ్బులు చెల్లించడం లేదన్నారు. గ్రామంలో పనులు చేయించే ఫీల్డ్ అసిస్టెంట్‌కు మూడు నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై వ్యవసాయ కూలీలు ఏకమై పోరాటాలు నిర్వహిస్తే తప్ప ప్రభుత్వ విధానాల్లో మార్పు రాదన్నారు. ఇందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీలకు అండగా నిలుస్తుందని, వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు



తీరును కూలీలకు అనుకూలంగా మార్చుకోవాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.600 కూలీ పెంచే విధంగా, ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలను సాధించుకునేందుకు మండలంలోని కూలీలందరూ ఏకం కావాలన్నారు. ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు మల్కని ఎల్లయ్య, మేక భాగ్యలక్ష్మి, కుంట పోశవ్వ, బందిగా రేణవ్వ, స్వప్న, లక్ష్మి, రజిత, కిష్టయ్య, యాదయ్య, చిన్న ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ సమరశీల ఉద్యమాలు

- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం
- విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మహాసభలో తీర్మానాలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. రాజేష్, అధ్యక్షులుగా ఎర్రోళ్ల మహేష్
- ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీ. రాజేష్ అన్నారు. శనివారం సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జోగిపేట్‌లో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఏడో మహాసభల్లో జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. భవిష్యత్తులో విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై పోరాటాలు తీవ్రతం చేస్తామన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టవలసిన ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేవన్నారు. ఐటిఐ పాలిటెక్నిక్ విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంగారెడ్డి ఐటిఐ హాస్టల్ భవనం శిథిలవస్తులో ఉందన్నారు. సంగారెడ్డి, హత్నూర ఐటిఐ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్స్ వార్డెన్ పోస్టులను సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో సౌకర్యాల సరిగా లేక విద్యార్థులు చనిపోతున్నారన్నారు. సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలో ప్రతినెల వైద్య పరీక్షలు విద్యార్థులకు నిర్వహించాలని డాక్టర్ల పర్యవేక్షణ ఉండాలన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులు చదువులు మానేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యతో సుమారు 17వేల మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు రాయలేకపోయారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో



ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈ మహేష్ ఉపాధ్యక్షులు కే.సతీష్ సహాయ కార్యదర్శి అర్జున్ జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

15 మందితో ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

అధ్యక్షుడిగా ఎర్రోళ్ల మహేష్, ఉపాధ్యక్షులుగా కే.సతీష్, వాణీ, కార్యదర్శిగా టి. రాజేష్, సహాయకార్యదర్శులుగా అర్జున్, విష్ణు జిల్లా కమిటీ సభ్యులుగా సాక్షి ,హరీష్, పవన్, ప్రశాంత్, దుర్గారెడ్డి, శేఖర్ యాదవ్, విజయ్ లను ఎన్నుకున్నారు

మాడ్యులస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
హాజరైన పాఠశాల ఫౌండర్ అండ్ డైరెక్టర్ మిథున్ నితిన్



నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

సిద్ధిపేట పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీలో గల మాడ్యులస్ పాఠశాలలో శనివారం మాడ్యూపెస్ట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. అందులో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యు గ్రాడ్యుయేషన్ డే, ఆరు నుండి తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు.. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు అన్ని నైపుణ్యాలను కలిగి ఉండేలా రూపొందించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ మరియు సాంస్కృతిక సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులందరిని ఆకట్టుకున్నాయి. చదువుతోపాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చేలా పాఠశాలలో భగవద్గీత పారాయణం, యోగా తరగతులు, రోబోటిక్, నైపుణ్యం పెంపొందిస్తున్నామని పాఠశాల ఫౌండర్, డైరెక్టర్ నితిన్ అన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా మానసిక, సామాజిక పరివర్తనను కలిగేలా.. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు ఇచ్చే సహాయ సహకారాలతో నైపుణ్యాలను పెంపొందిస్తున్నామన్నారు. ప్రారంభించిన విద్యా సంవత్సరంలోనే ఆల్ ఇండియా బిట్స్ పిలామీని ఒలంపియాల్లో అంతర్జాతీయ స్థాయిలో 33వ స్థానాన్ని అలామ అబాకస్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని తమ పాఠశాల సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు మణికంఠ, నాగ రవి, నెహ్రూ పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు.

బలవంతంగా నిమ్జ్‌కు భూములు తీసుకోవొద్దు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచందర్



నవతెలంగాణ-జహీరాబాద్

2013 భూసేకరణ చట్టంలో తొలగించిన చాప్టర్ 2,3, ను యధావిధిగా పెట్టాలని, బలవంతంగా నిమ్జ్‌కు భూములు తీసుకోవొద్దని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచందర్ అన్నారు. నిమ్జ్ పరిధిలోని మామిడిగి, హద్నూర్, హుసేల్లి, గుంజెట్టి గ్రామాల రైతులు శనివారం జహీరాబాద్ పట్టణంలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నిమ్జ్ కొసం గత ప్రభుత్వం రైతులను బెదిరించి భూములు తీసుకొనుటకు నిర్ణహిస్తే పెద్ద ఎత్తున పోరాటంతో పాటు న్యాయ పోరాటం చేసి భూములను కాపాడుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడ రైతుల సమతి లేకుండా నోటిఫికేషన్స్ వేసి రైతులను ఆందోళనకు గురించేయడం సరైంది కాదు అన్నారు. బి. ఆర్.యస్ ప్రభుత్వం 2013 చట్టంలోని చాప్టర్ 2,3, రైతులకు ప్రజలకు పరియావారనానికి గుండెకాయలాంటి చాప్టర్లను అసెంబ్లీ లో బాలాముందని రద్దు చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆమోదించి తెలంగాణ రైతంగానికి తీరని అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన లోపలపై విచారణలు ఏవిధంగా చేస్తుందో అందులో భాగంగానే రాష్ట్రైనా చాప్టర్ 2,3, చేర్చి రైతంగానికి న్యాయం చేయాలనీ కోరినారు. రైతుల అనుమతి లేకుండా బలవంతంగా వత్తిడి చేసి భూములు తీసుకోరాదని కోరినారు. నోటిఫికెషన్స్, నోటీసులను రద్దు చేయాలనీ కోరినారు. సారవంతమైన భూములను సైతం వ్యవసాయ ఎత్తర భూములకు తీసుకోవడం సరైంది కాదని అన్నారు. భూములను ఇచ్చేది లేదని రైతులు తెగేసి చేప్పారు. ఈ సమావేశంలో మామిడిగి, హుసేల్లి, హద్నూర్, గుంజెట్టి గ్రామాలకు చెందిన రైతులు పునీతకుమార్ దిక్సిత్, రాములు, సంతోష్, నారాయణ్ రావు, గుండారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గాలి రెడ్డి, సత్తర్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

అమిత్ షా మాటలకు దేశవ్యాప్తంగా నిరసనలు
డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నదని డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో శనివారం జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్, గాంధీ, రాజ్యాంగం చిత్రపటాలతో గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ.. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధాన మంత్రి మోడీ కూడా సమర్థించడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంపై ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ నినాదంతో అన్ని రాష్ట్రాల్లో పాదయాత్ర చేపడుతున్నదన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనలతో జనగామ జిల్లాలో పాదయాత్ర కార్యక్రమం ప్రారంభమైందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఈ పాదయాత్రలో ప్రజలను చైతన్య పరుస్తున్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీ ప్రభుత్వానికి బీజేపీ నాయకత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో ఆకునూరు గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ సమన్వయ కర్త లకావత్ ధన్వంతరి, పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి,పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణపట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఈనెల 25, 26, 27 వరకు ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ అధ్యక్ష కార్యదర్శులు సుద్దాల వంశీ, కోనేరు ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గజ్వేల్ పట్టణంలో శనివారం మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి రాష్ట్ర మహాస భలకు ఖమ్మం నగరం వేదిక కాబోతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి విద్యార్థి ఉద్యమాలకు, ప్రధానంగా కరెంటు ఉద్యమంలో విద్యా ర్థులు పాల్గొనేలా చరిత్రాత్మక పాత్ర పోషించేలా ఖమ్మంలో ఉమ్మడి రాష్ట్ర మహాసభలు 2000లో నిర్వహించామని.. 25 ఏండ్ల తర్వాత మళ్లీ అక్కడ మహాసభలు జరుగుతు న్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలు, రాష్ట్ర యూనివర్సిటీలు, సెంట్రల్ యూనివర్సిటీలు నుం చి 1000 మంది విద్యార్థి ప్రతినిధులు వివిధ రంగాలకు చెందిన అతిథులు, పలు రాష్ట్రాల నుంచి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతు న్నారన్నారు. విద్యారంగలో వస్తున్న పాలసీలు, సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉద్యమిస్తున్నదన్నారు. ప్రస్తుత కేంద్ర పాలకులు విద్యను అంగడిసరుకుగా మార్చుతున్నారన్నారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని సమూలంగా మార్చి, కార్పొరేటీకరణ, కాషాయి కరణ, విద్యా కేంద్రీకరణ చేయాలనే విధానాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టం అమలు, బడ్జెట్లో విద్యకు 10శాతం, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్యార్థి పోరాటాలకు ఈ మహాసభలు దిక్సూచి కానున్నాయని.. కాబట్టి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక మంలో డివిజన్ ఉపాధ్యక్షుడు కొంక ప్రణయ్ డివిజన్ నాయకులు సాగర్, రాజు, రాజశేఖర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం

- గత పదేండ్ల కాలంలో ఎన్నో ఇబ్బందులు
- ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట : గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు గత పదేండ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థ ఇబ్బందుల పాలైందని, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం జరిగిందని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని హరిత హెూటల్‌లో శనివారం జరగ్గా.. తహసీల్దార్ సరిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుందన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారు లను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు, రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. ప్రభుత్వం 11 వేల మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియా మకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను క్రమంగా సాధించుకుంటున్నామన్నారు. అయితే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిం చేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించామన్నారు. గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమ స్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు , ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో



భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. అంతకు ముందు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామ కృష్ణ, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి మాట్లాడు తూ మనం ఐక్యంగా ఉండి, సమస్యల పరిష్కారానికి లచ్చిరెడ్డి నాయకత్వంలో పనిచేద్దామని అన్నారు. ఈ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, డిప్యూటీ కలెక్టర్లు గీత, సుధా, నిర్మల, హసీనాభేగం, విష్ణుసాగర్, ఉమ్మడి జిల్లా పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ అశోక్, భవాని, మహేష్, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చేబర్తిలో కనువిప్పు కళాజాత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాల్లో గుట్కా గంజాయి వంటి మత్తుపదార్థాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రాత్రి మండల పరిదిలోని చేబర్తిలో సిద్దిపేట పోలీసు కమిషనర్ అధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయన్నారు. ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్సాప్‌లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయొద్దన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ (www.cybercrime.gov.in)లో ఫిర్యాదు చేయాలన్నారు. తదితర అంశాల పై ఎల్ఈడి స్క్రీన్ వీడియో, ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కాళాబృందం సభ్యులు బాలనర్సు, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు యాదగిరి, గ్రామస్థులు, తదితరులున్నారు

బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-రాయపోల్

ఛలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు రాయపోల్ నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేద్దామని రాయపోల్ పార్టీ మండలాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈనెల 27న మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి సుమారుగా 100 మంది తరలిరావాలన్నారు. రాబోయే రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి లింగాయపల్లి యాదగిరి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ కోఆప్షన్ పర్వీజ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

గరీబోళ్ళు సైతం సన్నబియ్యం తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-తొగుట

గరీబోళ్ళు సైతం సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నాడు నేడు గరీబోళ్ల జీవితాల్లో వెలుగులు నింపేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గ్రామ ప్రజల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాత్కూ ల లీలా దేవి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ కంకణాల నరసింహులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జన బోయిన అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భయంతో యువకుడు ఆత్మహత్య


(ఫైల్)

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

చేసిన దొంగతనం గురించి తండ్రికి తెలిస్తే కొడతాడు అని భయపడి ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లూరు గ్రామానికి చెందిన కర్రె సంజయ్ (18) వారం రోజుల క్రితం స్నేహితులతో కలిసి దొంగతనం చేశాడు. అం ుతే ఆ విషయం తండ్రికి తెలిస్తే కొడతాడని భయపడ్డాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం తండ్రి కర్రె బాలయ్యతో కలిసి భోజనం చేసి.. తాను ఇంట్లో పడుకుంటాను అని చెప్పి సంజయ్ లోపలికి వెళ్ళాడు. బాలయ్య ఇంటిబయట పడుకున్నాడు. ఓ వ్యక్తి వచ్చి మీ కుమారుడు ఎక్కడ అని బాలయ్యను అడగ్గా.. లోపల ఉన్నాడు అని చెప్పి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంటిస్లాబ్‌కు చున్నీతో ఉరేసుకుని కనిపించాడు. వెంటనే కిందికి దింపి చూడగా అప్పటికే మృతి చెందాడు. ఈ విషయమై తన చిన్న కుమారుడిని అడగగా వారం రోజుల క్రితం స్నేహితుడితో కలిసి చేసిన దొంగతనం తనకు తెలిస్తే కొడుతాననే భయంతో ఆత్మహత్య చేసుకున్నట్టుగా చెప్పినట్టు బాలయ్య తెలిపాడు. తన కొడుకు మరణం పై ఎలాంటి అనుమానం లేదని తండ్రి బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

- ప్రారంభమైన నరసింహుని ఉత్సవాలు
- ముస్తాబవుతున్న ప్రసిద్ధ ఆలయ క్షేత్రం
- 8న కల్యాణోత్సవం, 12న శకటోత్సవం, 13న రథోత్సవం
- నిధుల కొరతతో నిలిచిన ఆలయాభివృద్ధి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ఏకశిల పర్వతంపై గుహలోని గర్భాలయంలో స్వయంభూ వెలసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి.. అమ్మవారితో దక్షిణముఖుడై కొలువుదీరి నిత్య పూజలందుకుంటున్నాడు. ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయానికి.. ప్రతియేటా చైత్ర శుద్ధ సప్తమి నుండి చైత్ర శుద్ధ బహుళ సప్తమి వం ుకు ఆలయ అభివృద్ధి కమిటీ బ్రహ్మోత్స వాలను వైభవంగా నిర్వహిస్తారు. ఈ యేడు ప్రసిద్ధ శ్రీ లక్ష్మినం ౦సింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబైంది.

ఆలయంలోని స్తంభాలపై శిల్పకళా ప్రత్యేకం..

పూర్తిగా రాతి కట్టడంతో నిర్మితమైంది శ్రీ లక్ష్మిన రసింహ స్వామి ఆలయం. కాకతీయుల కాలంలో ఆలయం నిర్మించినట్టు శిల్ప కళా నైపుణ్యా లు చెబుతు న్నాయి. ఆలయంలోని నాలుగు స్తంభాలపై చెక్కి శిల్ప కళా వైభవం ప్రత్యేకతను సంతరించుకుంటుంది. ఆలయంలో కన్పించే రాతి కట్టడాలు అబ్బుర పరుస్తాయి.

ప్రధాన ఘట్టాలు..

- 8న ఏకదశి రోజున లక్ష్మినరసింహ స్వామి తిరు కల్యాణోత్సవం..
- 12న పౌర్ణమి రోజున శకటోత్సవం (బండ్లుతిరుగుట)..
- 13న పాడ్యమి రోజున ధివ్య రథోత్సవం..

ఏకశిల గుట్టపై నిర్మించిన అండాళ్ స్థూపం, శివాలయ ుంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు..

శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. ప్రారంభమైన బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 20 వరకు నిర్వహించనున్నారు. నిత్యం లక్ష్మినరసింహ స్వామి గోవింద నామస్మరణతో వివిధ రూపాల్లో ఉత్సవ మూర్తులతో ప్రత్యేక పూజలందు కుంటూ భక్తులకు దర్శనమివ్వనున్నారు.

పట్టించుకొని దేవాదాయ శాఖ..

శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయం ప్రసిద్ధిగాంచిన క్షేత్రం. సిద్దిపేట జిల్లాలో మండలాన్ని కలిపిన అనంత ుంరం ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధి లోకి తీసుకున్నారు. ఆలయానికి భక్తులు సమర్పించే కానుకలను దేవాదాయ శాఖ తీసుకుంటుంది. రూ.లక్షల్లో సమకూరే హుండీ ఆదాయం, అభరణా లను దేవాదాయ శాఖాధికారులు తమపరిధిలోకి తీసుకుని జమ చేసుకుం టున్నారు. ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ నిధులు కేటాయించకుండా ఆదాయం లాక్కెళ్లుతోందని భక్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం తీసుకెళ్లడంతో పాటు కొంతమేర దేవాదాయ శాఖ నిధులు మంజూరీ చేసిఆలయాభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.





నిధుల కొరతతో నిలిచిన అభివృద్ధి..



కాకతీయుల కాలంలో నిర్మించిన రాతి ఆలయంలో శ్రీ లక్ష్మినరసింహ స్వామి కొలువుదీరి భక్తులతో పూజలం దుకుంటున్నాడు. శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మినం ౦సింహ స్వామి ప్రసిద్ధ క్షేత్రం ప్రభుత్వాలు పట్టించుకోక పోవవంతోఅభివృద్ధికి నోచుకోవడం లేదు. గతంలో పరి పాలన సాగించిన ప్రభుత్వాలు ఆలయాభివృద్ధికి నిధుల ు కేటాయించక పోవడంతో అభివృద్ధి నిలిచిపో యింది. ఇటీవల పరిపాలన చేపట్టిన ప్రభుత్వం రూ.కోటితో చేపట్టిన అభివృద్ధి పనులు నిధుల కొరతతో అర్ధాంతా రినికే ముగిసిపోయాయి. మరో రూ.కోటి నిధులు అవసర మవుతాయని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయని.. ఆలయాభివృద్ధి మాట లకే పరిమితవువుతోందని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని నిధులు మంజూరీ చేసి ఆలయ అ భివృద్ధికి దొహదపడాలని ఎమ్మెల్యేకువిజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యమే..



శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యానారాయణ శాయశక్తుల కృషి చేయడానికి సంసిద్దంగా ఉన్నాడు. సంబంధిత అధికా రులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం వల్ల అభివృద్ధికి నోచుకోవడంలేదు .ఆలయ అభివృద్ధికి ఎమ్మె ల్యే ప్రత్యేక శ్రద్ధ చూపి రూ.కోటి నిధులు మంజూరీ చేశారు అధికారుల సరైన ప్రణాళిక రూపొందించకపోవడంతో నిధుల కొరత వల్ల అర్థాంతరంగా నిలిచిపోయాయి.అభివృద్ధికి నిధుల కోసం పాలకవర్గం పక్షాన ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తాం.

-జెల్లా ప్రభాకర్,ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్, బెజ్జంకి

ప్రశాంత వాతావరణంలో శోభాయాత్రలు జరపాలి

గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

శ్రీరామనవమి, హనుమాన్ జయంతి పర్వదినాలు ప్రశాంతంగా జరపాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. గజ్వేల్ పిఎన్ఆర్ గార్డెన్ లో పీస్ కమిటీ శాంతి సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలు పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. జాతి, మతం, కులం, వర్గం, అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమన్నారు. ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు, కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపలన్నారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుందన్నారు. అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమన్నారు. తప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు. ముఖ్యంగా యువతతో ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తు న్నారు వారిపై ఒక నిఘా పెట్టాలని సూచించారు. శ్రీరామనవమి సందర్భంగా జరిగే శోభాయాత్రలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకో వాలన్నారు. ఆవేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరిం చాలని చెడును తృంచివేయాలని తెలిపారు. సోషల్ మీడి యా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకో వాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటావ ున్నారు. అలాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఈ సమా వేశంలో గజ్వేల్ సిఐలు సైదా, ముత్యంరాజు, గజ్వేల్ మున్సి పల్ కమిషనర్ నరసయ్య, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, వివిధ మతాలకు చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుంచి పెద్దఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో స్థానిక నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బీఆర్ఎస్‌కు ప్రజలు జేజేలు పలుకుతు న్నారన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు. బహిరంగ సభకు మండలం నుండి 2500 మందిని తరలిస్తామన్నారు. కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలు వేరి మల్లారెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్‌లు బోధనం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



బైక్‌ల దొంగ అరెస్ట్..

ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టిస్తున్న వ్యక్తి కూడా..

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

తరచుగా బైక్‌లను దొంగతనం చేస్తున్న వ్యక్తితో పాటు, అతనికి సహకరిస్తూ ఆ దొంగ బండ్లకు ఫోర్జరీ కాగితాలు సృష్టిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు.ఆయన వివరాల ప్రకారం..

సిద్దిపేట పట్టణం ఆదర్శనగర్‌కు చెందిన నర్రా బాబు అదే వీధిలో క్రిస్టియన్ భవన్ ఎదుట ఉంచిన తన బైక్‌ను ఎవరో ఎత్తుకెళ్లినట్లుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో కేసు నమోదు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే కరీంనగర్ రోడ్డు మార్కెట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా.. సిద్దిపేట పట్టణం కేసీఆర్ నగర్‌కు చెందిన ఓర్సు కృష్ణ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. దాంతో అతడిని పట్టుకొని విచారించగా.. తాను బైక్‌ల దొంగతనం చేస్తున్నట్టుగా ఒప్పుకుని.. తన కాలనీకే చెందిన బండ్లగుండ్ల నాగరాజుతో కలసి ఆ బైక్ లకు వర్జినల్ డాక్యుమెంట్స్ పోల్చే విధంగా, ఫోర్జరీ డాక్యుమెంట్స్, ఆర్సీలను సృష్టించి బండ్లను అమ్ముకోవడం, కుదవ పెట్టడం చేస్తునట్లుగా తెలిపాడు. వారిద్దరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగతనం చేసిన రెండు బైక్ లతో పాటు, కంప్యూటర్, ప్రింటర్, ఫోర్జరీ కాగితాలను స్వాధీనం చేసుకుని.. ఇద్దరినీ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. కేసును చేదించడంలో పోలీస్ సిబ్బంది సుధకర్ రెడ్డి, కనకరాజు, ప్రశాంత్ రెడ్డి లు కీలక పాత్ర వహించారని వారిని అభినందించారు.

చేబర్తిలో కనువిప్పు కళాజాత



నవతెలంగాణ-మర్కుక్

గ్రామాలలో గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ అధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని, ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తమవిధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్సఅప్‌లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధమన్నారు. టోల్ ఫ్రీ, తదితర అంశాలపై ఎల్ఈడి స్క్రీన్ వీడియో, ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కాళాబృందం సభ్యులు బాలనర్సు, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు యాదగిరి, గ్రామస్థులు, తదితరులున్నారు

వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఈనెల 27న జరగనున్న ఛలో వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు రహీముద్దీన్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ముందుగా తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి గుర్తు చేసుకున్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని.. కానీ కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలో తల్లడిల్లుతోందని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో వరంగ్‌లో జరుగుతున్న బీఆర్ఎస్ రజోత్సవ సభలను జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు స్టీవెన్‌రెడ్డి, కోఆప్షన్ చైర్మెన్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచుల అధ్యక్షుడు పూజిత వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీల అధ్యక్షుడు బండారు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు..

మతోన్మాద బీజేపీని నమ్మొద్దు

నవతెలంగాణ-అక్కన్నపేట

మత విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడుపుకునే బీజేపీని ప్రజలు నమ్మొద్దని అక్కన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. జై భీమ్.. జై బాబు.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మైసమ్మ వాగు, కుందన్ వానిపల్లి, చౌటకుంట, గండిపల్లి, శ్రీరామ్ తండా, పంచరాయి తండా, రామవరం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివక్షతలు తొలగిపోయి సామాజిక న్యాయం, శాంతి సంక్షేమాలు కాపాడాలంటే, రాజ్యాం గం రక్షించబడాలన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా బాధితులకు రక్షణ కవచమే భారత రాజ్యాంగమన్నారు. అలాంటి గొప్ప రాజ్యాంగ శాసనాన్ని రాజకీయ లబ్ధి కోసం బీజేపీ కాలరాసే పనిచేస్తున్నదని ఆరోపించారు. అందులో భాగంగానే ఒకే దేశం ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు వంటివి తీసుకువచ్చి కుల మతాల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన కల్పించి రాజ్యాంగ విలువలను తెలియజేస్తుందన్నారు.



అనంతరం బాబు జగ్జీవన్ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి, రాజిరెడ్డి, యూత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాము, చౌటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పులికాసి రమేష్, పంగ రాకేష్, పర్శరాములు, కుందన్ వానిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

మా భూమి రథయాత్రని విజయవంతం చేయాలి

డీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో విశారదన్ మహారాజు చేపట్టిన లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డమీద 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, అనగారిన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని



కలిగించి, రాజ్యాధికారాన్ని సాధించడం కోసమే బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్ అండ్ రాజ్యాధికార సాధనలో లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమై మూడేండ్ల మూడు నెలల పాటు 33 జిల్లాల మీదుగా పాదయాత్ర కొనసాగిందన్నారు. ప్రజా సమస్యల మీద పోరాడుతూ అణగారిన వర్గాల రాజ్యాధికార లక్ష్యం దిశగా సాగుతుందన్నారు. ఈ యాత్రని విజయవంతం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ,ఎస్సీ, ఎస్టీ, అనగారిన వర్గాల ప్రజలు, మేధావులు, బుద్ధి జీవులు, ప్రజాస్వామ్యవాదులు, అగ్రకులాల్లో ఉన్న పేదలు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల అధ్యక్షులు చెంచల ఎల్లన్న, మండల నాయకులు భిక్ష మహారాజ్ ,జంగం ప్రశాంత్, బోయినీ అమృత్ , మండల మీడియా కన్వీనర్ ములుగురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచల కళ్యాణ కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

భద్రాచలానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత గజ్వేల్ కు దక్కుతుందని ఎఫ్డిసి మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయం వద్ద భద్రాచల కళ్యాణ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలంలో గజ్వేల్ పేరును అగ్రగామిగా నిలిపిన ఘనత గజ్వేల్ వాసి రామకోటి రామరాజుకి దక్కుతుందన్నారు. నేడు భద్రాచల దేవస్థానంలో కన్నుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణంకు సంబందించిన కరపత్రాలు,గోడ పత్రిక ఆవిష్కరి ంచడం సంతోషంగా ఉందన్నారు. లోకకళ్యాణార్థమే సీతారా ముల కళ్యాణం జరుగుతుందన్నారు. రామకోటి రామరాజు ఈ మద్యే భద్రాచల దేవస్థాననానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించడం గజ్వేల్ కే గర్వకారణమన్నారు. భద్రాచల దేవస్థానం వారు ప్రతి కార్యక్రమంలో రామకోటి రామరాజును భాగస్వామిని చేయడం ఆయన రామభక్తికి నిదర్శనమన్నారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అంత తిరిగి గోటి తలంబ్రాలను లక్షలాది భక్తులతో ఓలిపించి అందించడం రామకోటి రామరాజును సాధ్యమైందన్నారు. మరో భక్త రామదాసుగా కీర్తించడం గజ్వేల్‌కే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలోసమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, మూడవ వార్డు మాజీ



కౌన్సిలర్ లు మరికంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్,ఉప్పల మెట్టయ్య, ఆలయ కమిటీ సభ్యులు రొట్టెల శ్రీనివాస్ కాదుల్ల దేవేందర్, కాదుల్ల ఎల్లేషం, శ్రీరామ్ కృష్ణ రాజు బెదిరమైన మల్లేశం, ఎల్ల వెంకటేష్ ఏక్కలదేవ్ కన్నా యాదవ్, రొట్టెల భాగ్యలక్ష్మి, నాందాస్ ఇందిరా,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీమంతుడు, పేదోడూ ఒకే రకమైన తిండి తినాలి

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్రంలో పేద ధనిక తేడా లేకుండా శ్రీమంతుడు పేద ప్రజలు ఒకే రకమైన అన్నం తినాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో చూస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని కడుపు నింపుతున్నారు. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను నేటి నుండి రాష్ట్రంలోని పేద వర్గాలకు తినిపిస్తున్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సన్న బియ్యం పొందబోతున్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియ్యాని ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి, మాజీ సర్పంచులు ఎల్లయ్య, మల్లేష్, చందు, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాలింగేశ్వర ఆలయానికి సీసీ కెమెరాల బహుకరణ

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా కరీంనగర్ లోని ఏ టు జెడ్ మెడికల్ షాప్ యజవ ాని వాసాల మహేష్ సీసీ కెమెరాలను శనివారం మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ నిర్వాహకులు తోడేటి రమేష్‌కు అందజేశారు. ఆలయ కమిటీ తరఫున దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు.. సంఘసంస్కర్త రాజకీయవేత్త అని అన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు, ఈ పంచాయతీ ఆపరేటర్ల నవీన్, స్వామి, మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలో గల స్థానిక ఎల్లమ్మ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివన్నారు. అణగారిన వర్గాలకు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. సంక్షేమ హాస్టల్లో సృష్టికర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు బుద్ధ మహేందర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ కరుణాకర్, ఎం.జెఏ.ఫ్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శివదాస్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో జలధానం కార్యక్రమంలో భాగంగా వేసవికాలం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ.. వేసవికాలంలో బాట సారుల దాహార్తిని తీర్చేందుకు బాల థెరిసా పేరుతో జలధానం అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టరన్నారు. ఈ కార్యక్రమం లో కో ఆర్డి నేటర్ సంజాత, బందెల సుజాత, వంటి సంజాత, గుడిపాక రేణుక, చిలుకల లాస్య, మంగ, రమ్య పాల్గొన్నారు.

శాలపల్లేలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి


మండల పరిధిలోని తోటపల్లి అనుబంధ గ్రామం శాలపల్లేలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. నాయకులు బైరి సంతోష్,ఒంటె సంపత్ రెడ్డి,జంగిటీ సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల గోడ ప్రతిని మానకొండూరు నియోజకవర్గ ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఆవిష్కరించినట్టు ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ జెల్లా ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, నాయకులు బైర సంతోష్,రొడ్డ మల్లేశం, ఆలయ కమిటి సభ్యులు హజరైనట్టు ప్రభాకర్ పేర్కొన్నారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రత్యేక కృషితో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన రూ.10 లక్షలతో మండల పదిధిలోని దాచారం గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు మాజీ ఎంపీటీసీ, బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు తెలిపారు. శనివారం దాచారం గ్రామంలో చేపట్టనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సోల్లు అజయ్ వర్మతో కలిసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
8
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 06 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

సత్య స్పోర్ట్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత చలివేంద్రం

నవతెలంగాణ-అమీన్‌పూర్



ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని సత్య స్పోర్ట్స్ సెంటర్ నిర్వాహకులు వీర వెంకట సత్యనారాయణ అన్నారు. శనివారం అమీన్ పూర్ నుంచి బంధం కొమ్ము వెళ్లే ప్రధాన రహదారిలో సత్య స్పోర్ట్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలోఉచితంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో చల్లని నీరు మజ్జిగను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ వేసవి దృష్టిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలు బాగా ఉండటంతో బయటకు వెళ్లినప్పుడు ఎండ తీవ్రత గురి కాకుండా చల్లని పానీయాలు తీసుకోవాలని కోరారు.

రేషన్ షాపుల తనిఖీ చేసిన అధికారులు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



న్యాల్ కల్ మండలం లోని హుసేల్లి గ్రామ రేషన్ షాప్‌ను ఉప తహసిల్దార్ రాజిరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భం గా ఆయన రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ ఇబ్బందులు లేకుండా చేయాలని రేషన్ డీలర్లకు సూచించారు. సన్న బియ్యం పథకం పంపిణీ ఏలా కొనసాగుతుందో తెలుసుకున్నారు. రేషన్ బియ్యం పంపిణీలో నిర్వహిస్తే చేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు .

ప్రధానమంత్రిని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

-పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించినందుకు ప్రధానమంత్రి మోడీని అవమానించేలా మాట్లాడి దిష్టి బొమ్మను దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి దహనం చేసి అవమానించిన ముస్లింలపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించి నందుకు దేశ వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తుంటే రామచంద్రాపురంలో కొంత మంది ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ చట్టం గురించి సరైన అవగాహన లేక కావాలనే తమ స్వప్రయోజనాల కోసం మోడీని అవమానించేలా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఇంట్రడక్షన్ కన్వీనర్ వెంకటేష్, నాయకులు పద్మ, బసమ్మ, గీత, సంతోషి, నరేందర్ రెడ్డి, రవికుమార్ యాదవ్, సతీష్, నిరంజన్ చారి, రాఘవ, నారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాలు ముందుకు రావాలి









నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కల్హేర్ మండలంలోని మీర్ఖాన్ పేట, రాపర్తి గ్రామాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జై బాబు.. జై భీమ్.. జై సంవిధాన్ గ్రామాల్లో ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్గుల పోచయ్య అన్నారు. తర్వాత గ్రామ ప్రధాన వీధుల గుండా జై బాబ్ జై భీమ్ జై సంవిధాన్ చేస్తూ భారీ ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా బుర్గుల పోచయ్య మాట్లాడుతూ.. మహాత్మ గాంధీ అహింస విధానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రధాన కూడలిలో కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అంతకుముందు రాపర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్గుల పోచయ్య, మాజీ ఎంపీపీ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. దేవదాస్, తుకారం, రవి, హనుమాన్లు పటేల్, తదితరులు, పాల్గొన్నారు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాలు ముందుకు రావాలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం ఏఐసీసీ ఆదేశాల మేరకు న్యాల్‌కల్ మండలంలోని వడ్డీ గ్రామంలో నాయకులు "జై బాబు, జై భీమ్, జై సంవిధాన్"అంటూ పాదయాత్ర చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సభలో న్యాల్‌కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానిస్తూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలు రాజ్యాంగ స్ఫూర్తిని, గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, న్యాల్కల్ సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు .

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నిజాంపేట మండలంలోని ఖానాపూర్ బి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ అన్నారు. తర్వాత గ్రామ ప్రధాన వీధుల గుండా వీధుల గుండా జై బాబ్ జై భీమ్ జై సంవిధాన్ చేస్తూ భారీ ఊరేగింపు చేశారు. అనంతరం వారు మాత్మ గాంధీ అహింస విధానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రధాన కూడలిలో కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్

రాజ్యాంగం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రాఘవచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ సన్నాహక సంవిధన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబెద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల అవగాహన లేని వారికి అవగాహన కలిపించాలని పలువురు నాయకులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు సుభాష్ పాటిల్, మాజీ ఎంపీటీసీ రవీందర్, నాయకులు సుకుమార్, జైరాజ్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ నాయకులు బలరాం రెడ్డి, యూత్ నాయకులు జీవన్ రెడ్డి అన్నారు. శనివారం న్యాల్‌కల్ మండల పరిధిలో గంగ్వార్, చీకుర్తి గ్రామాల్లోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకంతో లబ్ధిదారులు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రత్నం, సందీప్ రెడ్డి, విట్టల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .

బంగారు పతకం సాధించిన భార్గవి



నవతెలంగాణ-జహీరాబాద్

కష్టపడేవారు ఎక్కడైనా రాణించగలుగుతారు పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అన్నారు. శనివారం ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరిగిన ఐఐటి అంతరాష్ట్ర క్రీడా పోటీల్లో క్యారం బోర్డులో జహీరాబాద్ పట్టణమునకు చెందిన ఎలుగొండ వెంకటేశం కుమార్తె ఎలుగొండ భార్గవి బంగారు పతకం సాధించారు. మొట్టమొదటిసారిగా బంగారు పతకం సాధించిన భార్గవికి జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా భార్గవి ఇంకా అనేక బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. దీంతో జహీరాబాద్ నియోజకవర్గానికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు గాంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భార్గవికి పూలమాల శాలువాతో సన్మానించారు.

నేటి నుంచి జిన్నారంలో శ్రీరామనవమి ఉత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో శ్రీరామనవమి కళ్యాణ మహెూత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా నిర్వహించనున్నట్లు జిన్నారం కోదండ రామాలయం కమిటీ చైర్మెన్ బురెడ్డి భోజరెడ్డి తెలిపారు. భక్తులు జిన్నారంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణోత్సవా తిలకించాలని విజ్ఞప్తి చేశారు. సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో భాగంగా ఐదు రోజులపాటు వివిధ రకాల ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఊట్ల గ్రామంలో కూడా సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాలకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేసి భక్తులకు నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపారు.

దాస సాహిత్యాన్ని అందుబాటులోకి తేవడమే లక్ష్యం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రస్తుత కాలంలో అంతరించిపోతున్న దాస సాహిత్యాన్ని తెలంగాణలో అందుబాటులోకి తేవడమే తమ లక్ష్యం అని దాస సాహిత్య శిక్షకురాలు మా శెట్టి జ్యోతి అన్నారు. శుక్రవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రామాలయం వద్ద గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మహిళలతో కోలాట నృత్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాలలో దాస సాహిత్యం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. గత ఏడాది కాలంగా తెలంగాణలోని ఆడపడుచులతో ఈ సాహిత్యాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. శోభాయాత్ర, విగ్రహ ప్రతిష్ఠ, మహెూత్సవాల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ శిష్యులచే ఆడించడం ఆనందంగా ఉందన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లో ఏర్పాటు చేసిన కోలాటం పలువురిని ఆనందప రిచిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఎన్నో చేయాలని ప్రముఖులు ప్రశంసించారన్నారు. అనంతరం శిక్షణరాలు మా శెట్టి జ్యోతిని గ్రామస్తులు, ప్రముఖులు, కోలాటం బ్యాచ్ మహిళలు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోలాటం టీం లీడర్స్ పుట్ట సుభద్ర, అర్చన, 50 మంది కోలాటం మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడియత్నం కేసులో నిందితుడి అరెస్ట్

-సీఐ అరుణ్ కుమార్

నవతెలంగాణ-జోగిపేట

లైంగిక దాడియత్నం కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు జోగిపేట్ సీఐ అరుణ్ కుమార్ తెలిపారు, ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పుల్కల్ మండలం మిన్పూర్ గ్రామంలో బోయిని ఆంజనేయులు అనే వ్యక్తి అదే మండలం గొంగులూరు తండా కు చెందిన ఏర్పుల అనిత గత కొద్ది రోజులుగా భర్తతో గొడవపడి అమ్మవారి ఇంట్లోనే గోంగూగులూరు తండా లోనే ఉంటుంది. కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో మిన్పూర్ కు చెందిన ఆంజనేయులు ఇటీవల పరిచయం ఏర్పడింది. తన వద్ద పని ఉందని రావాలని తెలపడంతో ఆమె చౌటుకూరు బస్టాప్‌లోకి వచ్చింది, నిందితుడు ఆమెను తన బైక్ పై ఎత్తుకొని జేసీబీ కింద పని ఉందని పోసానిపేట బొమ్మ రెడ్డిగూడెం మధ్యలోని అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేయడంతో ఆమె ప్రతిఘటించింది. ఈ పెనుగులాటలో అనిందితుడు తాను తెచ్చుకున్న కత్తిని మెడపై ఉంచి లొంగిపొమ్మడంతో ఈ పెరుగులాటలో ఆమె మెడ పై తీవ్ర గాయం అయింది, ఆమె పోసానిపేట రోడ్డు పైకి వచ్చి పెద్దగా ఆ రవడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆమెను కాపాడారు. దీంతో నిందితుడు పారిపోవడం జరిగింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ తెలిపారు.



ఆదర్శ రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులైన వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిని శనివారం నియోజకవర్గం లోని బీఆర్ఎస్ నాయకులు, పలువురు ఘనంగా సన్మానించారు. రామచంద్రాపురం, జిన్నారం మండలాల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, భారతి నగర్, ఆర్.సి.పురం డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మోచి సంఘం, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు ఆదర్శ్ రెడ్డిని సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను వరంగల్ లో నిర్వహిస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభకు ప్రతీ ఊరు నుంచి జనసమీకరణ చేసి సభను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, గుమ్మడిదల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, రామచంద్రాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ,జిన్నారం బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు













నవతెలంగాణ-సంగారెడ్డి

అస్తాబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు శివశంకర్, శ్రీనివాస్, అనిల్, కిరణ్ కుమార్, అరుణ్ కుమార్, బాలరాజ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..భారత తొలి ఉపప్రధాని, భారతరత్న బాబూ జగజ్జీవనరామ్ జయంతి సందర్భంగా స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస రాథోడ్‌లు ఆయన విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, నిజాంపేట మండల అధ్యక్షులు విజయ్ కుమార్, రామచంద్రపురం అధ్యక్షులు ప్రకాష్, పటాన్చెరు అధ్యక్షులు సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి, జగద్గురు రవిదాస్ మోచి సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, సహా కార్యదర్శి గడ్డం పాండు రంగం, నాయకులు రాము, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఇన్చార్జి డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ పూలమాలవేసి ఆయన త్యాగాలను సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. సమానత్వం సామర్థ్యం కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి భారత మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రఘునాథరెడ్డి, శ్రీమాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మండలంలోని చింతల్గట్ గ్రామంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ చింతలగట్టు గ్రామ చౌరస్తా వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారత దేశ పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక కాలం పార్లమెంటేరియన్ గా పని చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్ , హుగ్గేలి రాములు, ఏఎంసీ డైరెక్టర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే ఇంటి వద్ద డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషి చేశారని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం కొట్లాడిన వీరుడని చేసిన సేవలను మనం ఎప్పుడు మరిచిపోలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ సెట్, తాహెర్ ఆలీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, సర్దార్ నాయక్ మాజీ జడ్పీటీసీ,శంకర్ ముదిరాజ్, బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,కిషన్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కోహిర్ మండలం చింతల్ ఘాట్ చౌరస్తా వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ స్వామిదాస్, రాజేందర్, రాజ్ కుమార్, చెంగల్ జైపాల్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మనూర్

మనూర్, నాగల్గిదా మండల కేంద్రాల్లోని మండల్ పరిషత్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలాలో బాబు జాగ్జీవన్ రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఎపీడీఓ మహేష్ కుమార్, తహసీల్దార్ శివరామకృష చిత్ర పటానికి పూల మాల వేశారు. ఆయన దేశం కోసం చేసిన సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణం బస్తాపూర్‌లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మాణిక్ రావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల వారిని భీ కొడుతున్న తరుణంలో వారి సంక్షేమానికి బాబు జగ్జీవన్ రామ్ చేసినటువంటి కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని దళితులు అన్ని విధాలుగా ఎదగాలని సూచించారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పస్తాపూర్ గ్రామంలో గల బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి, కోహిర్ మండలం చింతల్ ఘాట్ చౌరస్తా వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్, మాజీ ఎంపీటీసీ సంపత్ కుమార్, రాజేందర్, రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు సి.బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు